# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

/manamnews
www.manamnewsnews.com

కరీంనగర్
గురువారం
02-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 274
పేజీలు : 8

KARIMNAGAR | HYDERABAD | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


అశ్వయుజ మాసం, గురువారం, తిథి. పంచమి సా.09.52 వరకు, నక్షత్రం: ఆరుద్ర, ఉ:04.36 వరకు, వర్జ్యం: మ.06.57-08.41 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.06-10.51 వరకు, రాహుకాలం: ఉ.01.24-02.50 వరకు



ఇరు దేశాలు కొత్త శిఖరాలను

## చేరుకున్నాయి

భారత్-బంగ్లాదేశ్‌ల మధ్య సహకారం విజయవంతమైంది

కొన్ని దశాబ్దాలుగా చేయలేని పనులు.. గత 9 ఏళ్లలో చేశాం

అభివృద్ధి కార్యక్రమాలను బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాతో వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, నవంబర్ 1 :** కొన్ని దశాబ్దాలుగా చేయలేని ఎన్నో పనులను భారత్ - బంగ్లాదేశ్‌లు గత 9 ఏళ్లలో చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇరు దేశాల మధ్య సహకారం కొత్త శిఖరాలకు చేరుకుందని తెలిపారు. భారత్ సహకారంతో బంగ్లాదేశ్లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని మోదీ బుధవారం బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాతో కలిసి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. 'భారత్-బంగ్లాదేశ్‌లో ..మిగతా 2లో



## ప్రమాదపుటంచున మరో బ్యారేజ్..

అన్నారం సరస్వతి బ్యారేజ్ కి బుంగ..

ఉబికివస్తున్న నీరు..

నాటు పడవలో వెళ్లి పూడ్చే ప్రయత్నం..

లక్ష్మీ బ్యారేజ్ ఘటన మరువకముందే మరో బ్యారేజ్‌కి బుంగ..

వివరాలు.. 6లో



ప్రలోభాలకు లొంగితే నష్టపోయేది మనమే

# మన తలరాతను మార్చేది ఓటు

విజ్ఞతతో ఆలోచించి ఓటెయ్యాలి

అంబులెన్స్ కంటే ముందుండే వ్యక్తి సండ్ర

70 వేల మెజారిటీతో సండ్ర గెలవడం ఖాయం

ఎన్నికలయ్యాక దళితబంధు అమలు

సీతారామ ప్రాజెక్టుతో ఖమ్మం సస్యశ్యామలం

ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

ఎన్నికల్లో ఓటును అలవోకగా వేయొద్దు.. మీ తలరాత మార్చేది.. భవిష్యత్‌ను తీర్చిదిద్దేది మీ ఓటే.. మీరు ఆలోచించి చైతన్యంతో నిజమేదో ఆలోచించి ఓటు వేయాలి.. మీ శక్తి లేకపోతే మేం చేసేది ఏం లేదు..మీలో ఒకడిగా, కొట్లాడి తెలంగాణ తెచ్చిన వ్యక్తిగా చెబుతున్నాను.. అభ్యర్థి వెనుక ఉన్న పార్టీ ఏదీ..? చరిత్ర ఏందీ..? దృక్పథం ఏంది..? ప్రజల గురించి ఏం ఆలోచిస్తుంది ఆ పార్టీ అని తెలుసుకోవాలి

– సీఎం కేసీఆర్

**కల్లూరు, నవంబర్ 1(మనం న్యూస్) :** సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులని, ఆలోచన శక్తి ఉన్న ప్రాంతమిదని, ఏ పార్టీ మంచిదో, ఏ పార్టీ ప్రజల కోసం పనిచేస్తుందో విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు ఎన్ఎస్‌పి వద్ద జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ సభకు కదిలి వచ్చిన జన సంద్రాన్ని చూస్తుంటే రానున్న ఎన్నికల్లో 70, 80 వేల ఓట్ల మెజార్టీతో సండ్ర వెంకటవీరయ్య గెలుపు ఖాయమన్నారు. ఎన్నికలయ్యాక సత్తుపల్లిలో దళితబంధు అమలవుతుందన్నారు. దళిత బంధు అనే పదం పుట్టించిన మొగోడు కేసీఆర్ అని, ఎన్నికల కోసం జిమ్మిక్కులు చేసే వ్యక్తిని కాదన్నారు, దళిత బంధు కావాలని ఎవరు అడగలేదని, ఎవరు తనకు వినతి పత్రాలు అందించలేదని, దళితుల క్షేమం కోసం, వారి ..మిగతా 2లో



## కేసీఆర్‌కు బై బై చెప్పండి

కేసీఆర్ దోచుకున్న డబ్బును కక్కిస్తాం ప్రజలకు పంచుతాం...

తెలంగాణలో దొరల రాజ్యాన్ని తరిమేద్దాం

తెలంగాణకు శనిలా పట్టిన కేసీఆర్

కల్వకుర్తి సభలో రాహుల్ పిలుపు

రెండు శాతం ఓట్లు వచ్చే బీజేపీ.. ఓబీసీని సీఎం చేస్తుందా?: రాహుల్ గాంధీ

**కల్వకుర్తి, నవంబర్ 1 (మనం న్యూస్):** తెలంగాణ ప్రజలు సీఎం కేసీఆర్‌కు బై బై చెప్పాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వంలో ఆదాయం వచ్చే శాఖలన్నీ కేసీఆర్ కుటుంబం వద్దే ఉన్నాయని రాహుల్ ఆరోపించారు. ధరణితో కేసీఆర్ కుటుంబానికి మాత్రమే న్యాయం జరిగిందన్నారు. కేసీఆర్ లూటీ ..మిగతా 2లో



## మరాఠా రిజర్వేషన్‌కు అనుకూలమే

సీఎం ఏక్‌నాథ్ షిండే స్పష్టం

**ముంబయి, నవంబర్ 1 :** మరాఠా ప్రజలు సంయమనం పాటించాలని కోరారు. రిజర్వేషన్లు కల్పించడానికి చట్టపరమైన విధానాలు పాటించడానికి ప్రభుత్వానికి సమయం అవసరమని సీఎం ఏక్‌నాథ్ షిండే స్పష్టం చేశారు. మరాఠా రిజర్వేషన్లపై కొనసాగుతున్న ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో బుధవారం రాష్ట్రంలో సీఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో అఖిలపక్ష భేటీ జరిగింది. మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసనకారుడు మనోజ్ జరాండే నిరవధిక నిరాహార దీక్షను విరమించాలని అఖిలపక్ష నేతలు కోరారు. రాష్ట్రంలో శాంతియుత పరిస్థితులు నెలకొనాలను ఆకాంక్షించారు. ఈ అఖిలపక్ష భేటీలో డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, ఎన్సీపీ నేత శరద్ పవార్, శివసేన(యూబీటీ) నాయకుడు అనిల్ పరాబ్, శాసనసభ ప్రతిపక్ష నేత విజయ్ వాడెట్టివార్ తదితరులు పాల్గొన్నారు. మరాఠా రిజర్వేషన్లపై మహారాష్ట్రంలో కొద్ది రోజులుగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో చాలాచోట్లు హింసాత్మక ఘటనలు ..మిగతా 2లో

## వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

ఈ ఎన్నికలతో కేసీఆర్ ఖేల్ ఖతం

కేసీఆర్‌ను బంగాళాఖాతంలోకి విసరడం ఖాయం

'ఒకరిద్దరు నేతలు మారుతూ ఉండొచ్చు.. కానీ తెలంగాణ ప్రజలు మాత్రం కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావొద్దు

బిఆర్ఎస్ అవినీతిని గుర్తించిన ప్రజలు

ఎమ్మెల్యే ఈటల రాజేందర్

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా డికె అరుణ

2



## ఆగని మరాఠా ఉద్యమం..



2



## బీజేపీకి షాక్

మేనిఫెస్టో కమిటీ చైర్మనే పార్టీకి గుడ్‌బై..

మాజీ ఎంపీ వివేక్ రాజీనామా

బీజేపీ మేనిఫెస్టో పరిస్థితి ఏంటి..?

2

## కేసీఆర్‌ను గద్దె దించాలంటే కలసికట్టు పోరాటం



అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపాల్సిందే

వివేక వెంకటస్వామి చేరికతలో వెయ్యేనుగుల బలం

పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి వ్యాఖ్య

**హైదరాబాద్, నవంబర్ 1 (మనం న్యూస్):** బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌ను గద్దె దించాలంటే అంతా కలిసికట్టుగా పనిచేయాలని పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అవినీతి, కుటుంబ పాలనకు తెలంగాణలో తెరదించాలన్నారు. ఇది కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. బిజెపిని వీడి కాంగ్రెస్‌లో చేరిన వివేక్ వెంకటస్వామిని కూడా ఇదే కోరడం జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబంతో వివేక్‌కు ఎంతో అనుబంధం ఉందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన నోవోటెల్ హోటల్ వద్ద మీడియాతో మాట్లాడుతూ వివేక్‌తో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ) ఫోన్‌లో మాట్లాడి కాంగ్రెస్‌లో చేరాలని కోరారని, ఆయన కోరిక మేరకు రాహుల్ సమక్షంలో పార్టీలో చేరారన్నారు. వివేక్ తిరిగి కాంగ్రెస్‌లో చేరడమంటే ఆయన సొంత కుటుంబంలో చేరినట్లేనని, ఆయన్ను కాంగ్రెస్‌లోకి సాదరంగా ఆహ్వానిస్తున్నానని రేవంత్ అన్నారు. వివేక్ చేరిక కాంగ్రెస్‌కు వెయ్యేనుగుల బలాన్ని చేకూర్చిందన్నారు. కీలక సందర్భంలో ..మిగతా 2లో

### మంచిమాట

జ్ఞాపకాలు ఎప్పుడూ
ప్రత్యేకమైనవి ఒక్కోసారి
మనం ఏడ్చిన రోజులు
గుర్తు వచ్చిన మరో సారి
మనం నవ్విన రోజులు
గుర్తు చేసుకుంటూ
ఏడుస్తాం.

శుభోదయం

## వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ యాగం

విశాఖ పీఠాధిపతి ఆధ్వర్యంలో రాజశ్యామల యాగం

యాగంలో పాల్గొన్న కేసీఆర్ దంపతులు

2






# మన తలరాతను మార్చేది ఓటు

(మొదటిపేజీ తరువాయి)

ఆత్మగౌరవం నిలబడటం కోసమే దళిత బంధు పథకాన్ని ప్రవేశ పెట్టానని సూచించారు. 75 ఏళ్ల క్రితం స్వాతంత్ర్యం వచ్చినా దళితులు అణిచివేత అంటరానితనంతో వెనకబాటుకు గురియ్యారని, వారి కష్టాలను చూసిన కవి జాషువా బాధపడి పాటలు రాశాడని గుర్తు చేశారు. 52 ఏళ్ళు పాలించిన పార్టీలు దళితులను దశాబ్దాలుగా జెండాలు మోసేవారిగానే చూశారు తప్ప, మనుషులుగా గుర్తించలేదన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనే పిడికెడు మందితోనే దళితుల కోసం దళిత చైతన్య జ్యోతి అనే కార్యక్రమాలు పెట్టి వారిలో చైతన్యం తెచ్చానన్నారు. తెలంగాణ ఆదాయం మెరుగుపడిన అనంతరమే పథకాలు పెట్టానని సూచించారు. తెలంగాణ వచ్చిన కొత్తలో రూ.వెయ్యి పింఛన్‌ను ధఫాలుగా పెంచానన్నారు. కల్యాణ లక్ష్మిని రూ.50 వేల నుండి రూ.లక్షకు పెంచామన్నారు. ఎన్నికల కోసం చిల్లర రాజకీయాలు చేసే వ్యక్తిని నేను కాదన్నారు. బలుపు రాజకీయాలు చేస్తున్న నాయకులు ఏనాడైనా ప్రజల కోసం ఆలోచించారా అని ప్రశ్నించారు. గతంలో పాలించిన పార్టీలు, మంత్రులుగా పనిచేసిన నాయకులు నాగార్జునసాగర్ కాలువ పారుతుందని చంకలు గుద్దుకున్నారే తప్ప ఏనాడూ కరువు మండలాల కోసం సాగునీరందని గ్రామాల కోసం కాలవలు తవ్వాలని ఆలోచించలేదన్నారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి ఖమ్మానికి కరువన్నది రానీయకుండా చేస్తానని మాటిచ్చారు. అసెంబ్లీ వాకిలి లోనికి రానియ్యను అన్న వాళ్ళ నోర్లు మూయించేలా సండ్ర సత్తుపల్లి పైల్ మాన్ లా శాసనసభలో అడుగు పెడతాడని గర్వంగా చెప్పారు. తెలంగాణ వస్తే చీకటిమయమవుతుందన్న నాయకులు నేడు చీకట్లో మగ్గుతున్నారని, అభివృద్ధి తెలంగాణను చూసి కుళ్ళు కుంటున్నారన్నారు. రైతుల మీటర్లకు, మోటార్లు పెట్టాలని నరేంద్ర మోడీ చెబితే తాను చావనైనా చస్తాను కానీ, మీటర్లు పెట్టనని ఖరాఖండిగా చెప్పి, రూ.25వేల కోట్ల నష్టాన్ని భరించామన్నారు. ఎద్దు, వ్యవసాయం చూడని రాహుల్ రైతులకు ఏం మంచి చేస్తాడని ప్రశ్నించారు. ధరణితో ప్రజల కష్టాలు తీరిపోయాయని, అధికారుల చుట్టూ తిరగడం, పహనీల కోసం, పాసుబుక్కుల కోసం లంచాలు ఇచ్చే పని లేకుండా ధరణిని రూపొందించామన్నారు. వెంటపడి పనులు చేయించే సండ్రను గెలిపించుకుని పెత్తందారులుగా ప్రజలు ఉండాలని కోరారు. నాలుగు లైన్ల రోడ్డు ఉంటే తెలంగాణ, సింగిల్ రోడ్డు కనిపిస్తే ఆంధ్రా అని ప్రజలంటుంటే సంతోషంగా ఉందన్నారు.



## కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తున్నా : సండ్ర

కెసిఆర్ అడుగుజాడల్లో తాను పనిచేస్తున్నానని, ఒక్క మట్టి రోడ్డు లేని ఏకైక నియోజకవర్గంగా సత్తుపల్లి నియోజకవర్గం ఉందని, ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ధన్యవాదాలని సత్తుపల్లి ఎంఎల్‌ఏ, బిఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య పేర్కొన్నారు. అసెంబ్లీ గేటు దాటనియ్యమంటున్న నాయకులు, గతంలో ఎంత మందిని అసెంబ్లీ గేటు దాటించారని ప్రశ్నించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో చొక్కా ఏదన్నది చూడకుండా, పక్కాగా పథకాలు అమలు చేశామన్నారు. తాను శాసనసభ్యుడుగా కాకుండా కుటుంబ సభ్యుడిగా సాధారణ వ్యక్తిలా ప్రజల మధ్యలో ఉన్నానన్నారు. కల్లబొల్లి మాటలు చెబుతున్న కాంగ్రెస్ నాయకులు 52 ఏండ్లు సత్తుపల్లి నియోజకవర్గంలో ఏం చేశారని ప్రశ్నించారు. ముమ్మాటికీ దళిత బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ప్రశంసించారు. రాజకీయ స్వార్థం కోసం కొందరు స్వార్థపరులు ఎన్నికల కమిషన్ దగ్గర ఫిర్యాదు చేసి పథకాన్ని ఆపు చేశారన్నారు. రాజకీయ కోణం అనేది లేకుండా మానవీయ కోణంలో నియోజకవర్గంలో అభివృద్ధి పథకాలను అమలు చేశామన్నారు. అడిగిన వెంటనే అన్ని వర్గాల ప్రజలకు సామాజిక భవనాలను అందించిన కేసీఆర్ కు తాను రుణపడి ఉంటారన్నారు. ఈ సభలో రవాణా శాఖమంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పార్లమెంటరీ పక్ష నేత, ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు, హెటిరో డ్రగ్స్ అధినేత బండి పార్థసారధి రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ రావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే లావుడ్య రాముల నాయక్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జడ్పిటిసి కట్టా అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇరు దేశాలు కొత్త శిఖరాలను చేరుకున్నాయి

(మొదటిపేజీ తరువాయి)

మధ్య సహకారం విజయవంతమైంది. కొన్ని దశాబ్దాలుగా చేయలేని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను గత 9 ఏళ్లలో ఇరు దేశాలు కలిసి చేశాయి. ఇది ఎంతో సంతోషించదగిన విషయం అని ప్రధాని అన్నారు. భారత్ సహకారంతో బంగ్లాదేశ్ పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో అఖౌరా-అగర్తలా క్రాస్ బోర్డర్ రైలు లింక్, ఖుల్నా - మొంగ్లా పోర్ట్ రైలు లైన్, మైత్రి సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు ఉన్నాయి. అఖౌరా - అగర్తలా క్రాస్ బోర్డర్ రైలు లింక్ ప్రాజెక్ట్ పొడవు 12.24 కి.మీ. భారత్లో 6.78 కి.మీ, బంగ్లాదేశ్లో 5.46 కి.మీ మేర దీని నిర్మాణం జరిగింది. భారత ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ కోసం రూ. 392.52 కోట్లు ఖర్చు చేసింది. ఖుల్నా - మొంగ్లా పోర్ట్ రైలు లైన్ ప్రాజెక్ట్ వ్యయం 388.92 మిలియన్ డాలర్లు . ఈ ప్రాజెక్ట్ ద్వారా ఖుల్నా రైల్వే నెట్వర్క్‌ను బంగ్లాదేశ్‌లో రెండో అతిపెద్ద ఓడరేవు మొంగ్లా వరకు పొడిగించారు. దీని పొడవు 65 కి.మీ. ఇక మైత్రి సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా బంగ్లాదేశ్లోని ఖుల్నా డివిజన్‌లో ఉన్న రామ్పాల్ వద్ద 1320 మెగావాట్ల సామర్థ్యం కలిగిన పవర్ప్లాంట్ను నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను బంగ్లాదేశ్-ఇండియా ఫ్రెండ్షిప్ పవర్ కంపెనీ లిమిటెడ్ చేపట్టింది.

# ఏపీ ప్రజలకు ప్రధాని మోదీ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు

(మొదటిపేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం సోషల్ మీడియాలో ట్వీట్ చేశారాయన. ఏపీ ప్రజలు చైతన్యవంతులంటూ ట్వీట్ చేశారాయన. అంతే కాదు అసాధారణమైన ప్రతిభ, అచంచలమైన సంకల్పం, దృఢమైన పట్టుదల ఇక్కడి ప్రజల సొంతమంటూ ప్రధాని తన సందేశంలో కొనియాడారు. ఏపీ ప్రజల శ్రేయస్సు కోసం, విజయం కోసం నిరంతరం తాను ప్రార్థిస్తానంటూ ప్రధాని మోదీ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి

**తెలంగాణను అప్పులకుప్పగా మార్చిన కేసీఆర్**

**బీజేపీలో చేరిన బోథ్ ఎమ్మెల్యే బాపూరావు**

**అధికార పార్టీపై వ్యతిరేకత ఉందన్న కిషన్ రెడ్డి**

**3నుంచి ప్రచారం ఉధృతం చేస్తామని ప్రకటన**



న్యూఢిల్లీ/హైదరాబాద్, నవంబర్ 1 (మనం న్యూస్): కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ అప్పుల కుప్పగా మారిందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. 'తెలంగాణ ముందుకు వెళ్లాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి. బీజేపీని ప్రజలు ఆదరించాలని.. అనేక మంది పార్టీలో చేరుతున్నారు. బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బీజేపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఆయనను సాదరంగా బీజేపీలోకి స్వాగతిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో అనేక రకాల అవినీతి ఆరోపణలు ఉన్న వారికి, మాఫియా వ్యవస్థలను పెంచి పోషిస్తున్న వారికి కేసీఆర్ టికెట్స్ ఇచ్చారని విమర్శించారు. ఎలాంటి ఆరోపణలు లేకుండా, నిజాయితీగా పనిచేస్తున్న గిరిజన బిడ్డలకు టికెట్లు ఇవ్వలేదన్నారు. బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశం ఉందని, మిగతా స్థానాలకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో అధికార పార్టీపై పూర్తి వ్యతిరేకత ఉందని కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ ఎన్నికల ప్రచారాన్ని నవంబర్ 3 నుంచి ఉధృతం చేస్తామని కిషన్ రెడ్డి అన్నారు. అధికారమే లక్ష్యంగా ఎన్నికలకు పూర్తిగా సమాయత్తం అవుతామన్నారు. అలాగే కర్ణాటకలో మోసపూరిత హామీలు ఇచ్చిన కాంగ్రెస్ గురించి అక్కడి రైతులు స్వయంగా తెలంగాణకు వచ్చి చెబుతున్నారని అన్నారు. ఐదు నెలల్లో కర్ణాటకలో 'తెలంగాణ ఎలక్షన్ టాక్స్' పేరుతో కాంగ్రెస్ వసూళ్లకు పాల్పడుతోందని ఆరోపించారు. కర్ణాటక ప్రజలు నేరుగా తెలంగాణకు వచ్చి అక్కడ జరుగుతున్న పాలన గురించి చెబుతున్నారని అన్నారు. ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ కుట్రలకు తెరతీస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. చెన్నై సహా వివిధ మార్గాల ద్వారా తెలంగాణకు పెద్ద ఎత్తున డబ్బులు తరలిస్తున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో కర్ణాటకను ఎలా దోపిడీ చేస్తుందో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ అప్పుల రాష్ట్రంగా మారిపోయిందని విమర్శించారు. ఇలాంటి స్థితిలో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలంటే బీజేపీ నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ సర్కారు రావాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో బీజేపీ అతిపెద్ద పార్టీ అని కిషన్ రెడ్డి అన్నారు. ఎవరైనా పార్టీ వీడి వెళ్తే వచ్చే నష్టం లేదని అభిప్రాయపడ్డారు. బీజేపీ దేశం కోసం పనిచేస్తుందని, కేడర్ ఆధారిత పార్టీ బీజేపీ అని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. వ్యక్తిగత కారణాలతో ఎవరైనా వెళ్తే తాము ఏమీ చేయలేమని చెప్పారు. జనసేనతో సీట్ల సర్దుబాటుపై అధిష్టానంతో చర్చ జరుగుతోందన్నారు. మానిఫెస్టో మీద చర్చ జరుగుతోందని, మార్పులు, చేర్పులు జరుగుతున్నాయని చెప్పారు. ఆదిలాబాద్ వంటి వెనుకబడిన జిల్లాలో ఉపాధ్యాయ వృత్తి నుంచి రాజకీయాల్లోకి వచ్చానని ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు అన్నారు. ముగ్గురు ట్రైబల్ ఎమ్మెల్యేలకు కేసీఆర్ టికెట్లు ఇవ్వలేదన్నారు. కనీసం కలిసేందుకు ప్రయత్నించినా సరే అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు. ప్రధాని మోదీ పని తీరు చూశానని, అది నచ్చి బీజేపీలో చేరినట్లు చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కలిసి పనిచేసిన ఈటల రాజేందర్ సహా బీజేపీలో ఉన్న నేతలందరి సాయంతో బీజేపీ విజయానికి పనిచేస్తానని అన్నారు. సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం కేటాయించి కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలకు గౌరవం ఇస్తోందని అన్నారు. కేడర్ తనతోనే ఉందని, బోథ్ బీజేపీ అభ్యర్థి సోయం బాపూరావును గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ ఎంపీ టికెట్ ఆశిస్తున్నానని, ఇస్తారని భావిస్తున్నట్లు చెప్పారు.

# కేసీఆర్‌కు బై బై చెప్పండి

(మొదటిపేజీ తరువాయి)



చేసిన ప్రతీ పైసాను కాంగ్రెస్ కక్కిస్తుందని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ ప్రతి ఒక్కరి బ్యాంక్ అకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తానని చెప్పి మోసం చేశారన్నారు. తాను మోదీలా మోసం చేయనని చెప్పారు. ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని మాటిచ్చారు. తెలంగాణకు కేసీఆర్ రాజులాగా వ్యవహరిస్తున్నారని, దొరల తెలంగాణకు ప్రజలకు మధ్య ఈ ఎన్నికలు యుద్ధమని అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలో విజయభేరి యాత్ర పేరుతో తెలంగాణ కాంగ్రెస్ సభ నిర్వహించింది. ఈ సభలో రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బీజేపీపై ఆరోపణలు చేశారు. 'నాకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటిని కూడా గుంజుకున్నారు. దాంతో నేను ఆ ఇంటిని సంతోషంగా ఇచ్చేశా. మొత్తం దేశం, తెలంగాణ అంతా నా ఇల్లు. అవసరమైతే కోట్లాది మంది ప్రజలు అక్కున చేర్చుకుంటారు. బీజేపీకి ఎవరైతే వ్యతిరేకంగా ఉంటారో వారిపైన ఈడీ, సీబీఐ కేసులు ఉంటాయి. కానీ, బీఆర్ఎస్ పైన ఇలాంటివేమీ ఉండవు. బీజేపీ పెద్దలు తెలంగాణకు వచ్చి ఓబీసీ వ్యక్తిని సీఎంగా చేస్తానంటారు. ఇక్కడ వారికి రెండు శాతం ఓట్లు వస్తే సీఎంని ఎలా చేస్తారు. వీళ్ల తీరు ఎలా ఉందంటే.. అమెరికా అధ్యక్షుడిగా ఓబీసీ వ్యక్తిని మోదీ అమెరికా వెళ్లి చెప్పినట్లుందన్నారు. మహారాష్ట్ర, రాజస్థాన్, అసోం, ఉత్తర్ ప్రదేశ్ ఎక్కడైనా కాంగ్రెస్ పోటీ చేస్తే, అక్కడ ఎంఐఎం అభ్యర్థులు ప్రత్యక్షం అవుతారు. వాళ్లంతా అక్కడ బీజేపీ అభ్యర్థులకు సాయపడడానికి వస్తారు. ఈ ఎంఐఎం వాళ్లకు డబ్బులు కూడా బీజేపీనే ఇస్తుంది. అందుకే ఎంఐఎం బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు ఒకటే శక్తి. తెలంగాణలో బీజేపీ టైర్లు పంచర్ చేసినట్లుగానే కేంద్రంలో కూడా బీజేపీ టైర్లు పంచర్ చేస్తాము. ఇక్కడ తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్ గఢ్‌లో కూడా గెలవబోతున్నాం. తర్వాత కేంద్రంలోనూ గెలుస్తాం. అందరం కష్టపడి ఇక్కడ బీఆర్ఎస్‌ను ఓడిద్దాం. జనరల్ ఎన్నికల్లో బీజేపీని ఓడిద్దాం అని రాహుల్ గాంధీ పిలుపు ఇచ్చారు. ఇదిలావుంటే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణకు అకస్మాత్తుగా రావడం హాట్ టాపిక్‌గా మారింది. అసలు రాహుల్ రాకపై ఎందుకో గానీ కాంగ్రెస్ నేతలు గోప్యత పాటిస్తున్నారు. రాహుల్ ఎక్కడికీ వెళ్లడం లేదంటూనే ఆయన కోసం కాంగ్రెస్ నేతలు కాన్వాయ్ సిద్ధం చేస్తున్నారు. గంట పాటు రాహుల్ బయటకు వెళ్లేలా కాంగ్రెస్ నేతలు ఎలాన్ చేస్తున్నారు. అయితే ఆయన ఎక్కడకు వెళుతున్నారనేది మాత్రం బయటకు తెలియనివ్వడం లేదు. రాహుల్ ఈ సడెన్ విజిట్‌పై ఉత్కంఠ చోటు చేసుకుంది. రాహుల్ విజిట్‌పై పోలీసులు సైతం ఆరా తీస్తున్నారు. ఇప్పటి వరకూ రాహుల్ రాకపై కనీసం పోలీసులకు సైతం సమాచారం లేకపోవడం గమనార్హం. కాగా.. రాహుల్ గాంధీ బుధవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో బస్సు యాత్ర చేపట్టారు. మధ్యాహ్నం కల్వకుర్తి, జడ్చర్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. కల్వకుర్తిలో కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. అనంతరం నాలుగు గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో కార్నర్ మీటింగ్ చేపట్టారు. సాయంత్రం ఐదు గంటలకు రంగారెడ్డి జిల్లా, షాద్‌నగర్‌లో రైల్వే స్టేషన్ నుంచి బస్ స్టేషన్ కూడలి వరకు పాదయాత్ర చేశారు. మరోవైపు.. పార్టీ నేతలతో పలు అంశాలపై ఇప్పటికే నోవాటెల్‌లో చర్చలు జరిపారు. పెండింగ్ సీట్లపై టీపీసీసీ నేతలతో నిశితంగా చర్చించారు. ముఖ్యంగా కమ్యూనిస్టుల సీట్లపై ఇప్పటికే దాదాపు క్లారిటీ వచ్చినట్లుగా తెలుస్తోంది.ఈ సమావేశం తర్వాత.. సీనియర్ నేత వివేక్ వెంకటస్వామికి కండువా కప్పిన రాహుల్.. కాంగ్రెస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు.

# వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

హైదరాబాద్, నవంబర్ 1 (మనం న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుసుందని పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. వచ్చేది బిజెపి ప్రభుత్వమే అన్నారు. ఒకరిద్దరు ఏదో మాట్లాడినా బీజేపీ విజయాన్ని అడ్డుకోలేరని అన్నారు. ఈ ఎన్నికలతో కేసీఆర్ ఖేల్ ఖతం అన్నారు. బుధవారం నాడు బీజేపీ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... 'ఒకరిద్దరు నేతలు మారుతూ ఉండొచ్చు. కానీ తెలంగాణ ప్రజలు మాత్రం కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావొద్దు అని ప్రజలు ఫిక్స్ అయ్యారు. బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలపడం ఖాయం. కాంగ్రెస్ గత చరిత్ర తెలంగాణ ప్రజల కళ్ల ముందు కనిపిస్తోంది. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి పలుకుబడి, విశ్వాసం లేదు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసినా, బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసినా ఒకటే అని ప్రజలు గ్రహించారు. అందుకే ప్రజలు బీజేపీ పార్టీని గెలిపించాలి అన్న భావన ప్రజల్లో ఏర్పడిందని ఈటల రాజేందర్ తెలిపారు. ఇదిలావుంటే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఉంటున్నారు. ఈ మేరకు తన నిర్ణయాన్ని పార్టీ హైకమాండ్ తెలిపినట్లు సమాచారం. బుధవారం నాడు బీజేపీ పార్టీ ప్రధాన కార్యాలయంలో అరుణ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో బీజేపీ పార్టీ వైపు పెరుగుతున్న ఆదరణను చూసి, కాంగ్రెస్ పార్టీని పైకి లేపేలా ప్రయత్నాలు చేస్తున్నారని వాటిని నమ్మొద్దు. బలహీన వర్గాల నుంచి బీజేపీ పార్టీ సీఎంను చేస్తుంది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు బీజేపీ పార్టీతోనే నెరవేరుతాయని ప్రజలు భావిస్తున్నారు. డబుల్ ఇంజిన్ సర్కారు ఉంటేనే రాష్ట్ర ఆర్థిక స్థితి, ప్రజల జీవన స్థితి మెరుగు పడుతుంది. కాంగ్రెస్ అడ్డగోలుగా హామీలు ఇస్తూ తెలంగాణను నట్టేట ముంచే ప్రయత్నం చేస్తోంది. కాంగ్రెస్ పాలన జనం ఆల్రెడీ చూశారు. ఒకసారి బీజేపీ పార్టీకి అవకాశం ఇవ్వాలని ప్రజలు ఆలోచిస్తున్నారు. విలువలతో కూడిన రాజకీయం బీజేపీ పార్టీ చేస్తుంది. ఇదివరకు రాజగోపాల్‌రెడ్డి బీజేపీలో చేరినప్పుడు కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి చేరారు. అసెంబ్లీలో పోటీ చేయనని నేను గతంలోనే అధిష్ఠానానికి చెప్పాను. బీసీ సీఎం నినాదం నేపథ్యంలో నా గద్వాల స్థానం నుంచి బీసీ అభ్యర్థిని నిలబెడుతున్నాం అని డికే అరుణ తెలిపారు.

# బీజేపీకి షాక్

హైదరాబాద్, నవంబర్ 1 (మనం న్యూస్): తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది.. ఇదే సమయంలో పార్టీల్లో జంపింగ్ నేతల జోరు కొనసాగుతోంది.. అధికార పక్షం నుంచి ప్రతిపక్ష పార్టీల్లోకి ప్రతిపక్షాల నుంచి అధికార పక్షంలోకి నేతలు చేరుతూనే ఉన్నారు. సాధారణ లీడర్లు పార్టీలు మారితే.. సీట్ల ఎంపికలో తేడా కొట్టొచ్చు.. కానీ, కీలక బాధ్యతల్లో ఉన్న నేతలే పార్టీకి గుడ్బై చెబితే పరిస్థితి మరోలా ఉంటుంది.. ఇప్పుడు ఆ పరిస్థితి తెలంగాణ బీజేపీకి వచ్చింది.. ఎందుకంటే.. ఎన్నికల సమరంలో దూసుకుపోతున్న వేళ.. ఇప్పటికే అధికార బీఆర్ఎస్, ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీలు కొన్ని ఎన్నికల మేనిఫెస్టోలు ప్రకటించాయి.. తామ హామీలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నాయి.. ప్రచార అస్త్రాలుగా ఉపయోగించుకుంటున్నాయి.. ఇలాంటి కీలక సమయంలో బీజేపీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్గా ఉన్న మాజీ ఎంపీ వివేక వెంకటస్వామి పార్టీకి రాజీనామా చేశారు. దీంతో.. బీజేపీకి గట్టి షాక్ తగిలినట్టు అయ్యింది. బీజేపీ మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్‌గా ఉన్న వెంకటస్వామి.. పార్టీ మార్పుపై ఎప్పటి నుంచో ప్రచారం సాగుతూనే ఉంది.. బీఆర్ఎస్, కాంగ్రెస్ మేనిఫెస్టోలతో ప్రజల్లోకి వెళ్తున్నా.. బీఎస్పీ లాంటి పార్టీలు కూడా మేనిఫెస్టోలు ప్రకటించినా.. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి వచ్చేది మేమే.. కింగ్ మేకర్స్ కాదు.. మేమే కింగ్‌లం అంటూ ప్రకటనలు చేస్తున్న బీజేపీ నేతలు ఇప్పటికీ మేనెఫెస్టో తీసుకురాలేకపోయారు.. ఇప్పటి వరకు వివేక్ నేతృత్వంలో మేనిఫెస్టోపై ఏదైనా కసరత్తు జరిగినా.. ఆయనే పార్టీకి గుడ్‌బై చెప్పడంతో ఇప్పుడు బీజేపీ మేనిఫెస్టో వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చినట్టు అయ్యింది.. తెలంగాణలో అసలైన ప్రత్యామ్నాయం తామే అంటున్న బీఆర్ఎస్.. ఎప్పుడు మేనిఫెస్టోపై కసరత్తు ప్రారంభించి.. ఇంకా ఎప్పుడు మేనిఫెస్టో తీసుకు వస్తుంది అనేది ప్రశ్నగా మారింది. కాగా, ఎన్నికల వేళ బీజేపీలో వివేక్ రూపంలో మరో వికెట్ పడింది.. తాజాగా మాజీ ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ కండువా కప్పుకోగా.. ఆయన బాటలోనే ఇప్పుడు హస్తం పార్టీ గూటికి చేరారు వివేక్.. 2009లో తొలిసారి ఎంపీగా ఎన్నికైన వివేక్ రాష్ట్ర విభజన తర్వాత టీఆర్ఎస్‌లో చేరారు. ఆ తర్వాత ఆ పార్టీలో తగిన ప్రాధాన్యత లేదంటూ బీజేపీలో చేరారు.. ఇప్పుడు బీజేపీకి గుడ్బై చెప్పి.. తన నాన్న జి. వెంకటస్వామి సుదీర్ఘకాలం పనిచేసిన కాంగ్రెస్ పార్టీ గూటికి చేరారు.. బాధాతప్త హృదయంతో బీజేపీ రాజీనామా చేస్తున్నట్లు.. పార్టీలో తనకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డికి రాజీనామా లేఖకు పంపారు వివేక్. బీజేపీకి వివేక్ వెంకటస్వామి రాజీనామా చేస్తారని కొద్ది రోజులుగా ప్రచారం సాగుతూ వచ్చినా.. ఆ వార్తలను ఖండిస్తూ వచ్చిన వివేక్.. చివరకు ఆ వార్తలనే నిజం చేశారు.

# వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ యాగం

గజ్వేల్, నవంబర్ 1 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక యాగాన్ని చేపట్టారు. బుధవారం విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాముల ఆధ్వర్యంలో ఈ యాగానికి అంకురార్పణ జరిగింది. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో రాజశ్యామల సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగాన్ని నిర్వహిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి ప్రత్యేకంగా విచ్చేసిన పండితుల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఈ యాగం జరుగనుంది. గోపూజ అనంతరం కేసీఆర్ దంపతులు యాగశాల ప్రవేశం చేశారు. గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాసనతో యాగానికి అంకురార్పణ జరిగింది. కేసీఆర్ దంపతులు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామికి సాష్టాంగ నమస్కారం చేసి యాగంలో కూర్చున్నారు. కేసీఆర్ దంపతులతో స్వరూపానందేంద్ర స్వామి యాగ సంకల్పం చెప్పించారు. విశాఖ శ్రీ శారదాపీఠ అధిష్టాన దైవం రాజశ్యామల అమ్మవారికి స్వరూపానందేంద్ర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశ్యామల అమ్మవారిని వనదుర్గ అవతారంలో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాగం నిర్విఘ్నంగా కొనసాగాలని ముక్కోటి దేవతలను ప్రార్థిస్తూ అరాజార్చన, కర్కరీయ స్థాపన నిర్వహించారు. యాగంలో పాల్గొనే పండితులు, రుత్విక్కులకు కేసీఆర్ దంపతులు దీక్షా వస్త్రాలను స్వయంగా అందించారు. అఖండ స్థాపన అనంతరం అగ్నిమధనం చేసి యాగశాలలో అగ్నిని ప్రతిష్టించారు. తెలుగు రాష్ట్రాలు సర్వతోముఖాభివృద్ధి చెందాలని, సస్యశ్యామలంగా కళకళలాడాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ యాగాన్ని తలపెట్టారని పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి తెలిపారు. రాజశ్యామల యాగం విశాఖ శ్రీ శారదాపీఠానికి ప్రత్యేకమని స్పష్టం చేశారు. యాగంలో రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్, ఎంపీ నామా నాగేశ్వర్ రావు, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ మంత్రి వేణుగోపాల చారి, ప్రభుత్వ సలహాదారు అనురాగ్ శర్మ తదితరులు పాల్గొన్నారు. కాగా... ఎన్నికలు సమీపిస్తున్న వేళ ముఖ్యమంత్రి కేసీఆర్ మరో యాగానికి శ్రీకారం చుట్టడం చర్చనీయాంశంగా మారింది.

# ఆగని మరాఠా ఉద్యమం..

**మరో నలుగురు ఆత్మహత్య**

ముంబయి, నవంబర్ 1 : మహారాష్ట్రలో కొనసాగుతున్న మరాఠా రిజర్వేషన్ల ఉద్యమమం రోజురోజుకి తారాస్థాయికి చేరుకుంటూ ఉంది. ఇప్పటికే ఉద్యమంలో పాల్గొన్న చాలామంది ఉద్యమకారులు ఆత్మహత్యలకు పాల్పడి ప్రాణాలను కోల్పోయారు. కాగా బుధవారం మరో నలుగురు విషం తాగి ఆత్మహత్యకు పాలపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. మరాఠా కమ్యూనిటీకి ఓబిసి రిజర్వేషన్లు ఇవ్వాలంటూ జరుగుతున్న ఉద్యమానికి.. ఆ ఉద్యమానికి నేతృత్వం వహిస్తున్న మనోజ్ జరాంగేకి మద్దతు తెలుపుతూ 26 ఏళ్ల యువకుడు రంజిత్ మంజరే విషం తాగాడు. ఈ నేపథ్యంలో రంజిత్ మంజరేకి మద్దతుగా దీపక్ పాటిల్, యోగేష్ మంజ్రే, ప్రశాంత్ మంజ్రేలు ఆస్పత్రి ఆవరణలోనే విషపూరితమైన మందు తాగి ఆత్మహత్యకు యత్నించారు. నలుగురూ దేవ్గావ్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా మహారాష్ట్రలో మరాఠా సామాజిక వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని 32 సంవత్సరాల క్రితం మొదటి సారిగా మొదలైన ఈ ఉద్యమం దశాబ్దాలుగా కొనసాగుతూనే ఉంది. అయితే గత కొంత కాలంగా సద్దుమణిగి ఉన్న ఉద్యమం మరోసారి మనోజ్ జరాంగే నేతృత్వంలో ఊపిరి పోసుకుంది. ఉద్యమానికి నేతృత్వం వహిస్తున్న మనోజ్ జరాంగే నిరాహార దీక్షకు పూనుకున్నాడు. ఆయనకు మద్దతు ఇస్తూ చాలామంది యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇది ఇలా ఉండగా గత వారం రోజులుగా నిరాహార దీక్షలో ఉన్న మనోజ్ జరాంగే నిన్న సోమవారం అనారోగ్యానికి గురైయ్యారు. ఈ నేపథ్యంలో ఆగ్రహానికి లోనైన ఉద్యమకారులు మహారాష్ట్ర సీఎం మనోజ్ గురించి పట్టించుకోలేదని ఆరోపిస్తూ.. రాజకీయ నాయకుల ఇళ్లకు, కార్యాలయాలకు, దుకాణాలకు నిప్పు అంటిస్తూ మహారాష్ట్రలో హింసాత్మక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు.

# మరాఠా రిజర్వేషన్‌కు అనుకూలమే

(మొదటిపేజీ తరువాయి)

చోటుచేసుకున్నాయి. ఐదుమరాఠా జిల్లాల్లో ప్రభుత్వం కర్ఫ్యూ విధించింది. ప్రభుత్వ బస్సులను రద్దు చేశారు. ఆందోళనలు వ్యాప్తి చెందకుండా ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. బుధవారం నుంచి దీక్షను మరింత తీవ్రతరం చేస్తామని నిరవధిక నిరాహార దీక్ష చేపడుతున్న మనోజ్ జరాండే హెచ్చరికలు జారీ చేశారు. దీంతో ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష భేటీ నిర్వహించింది. మరాఠా రిజర్వేషన్లపై మంగళవారం తీవ్రస్థాయికి చేరాయి. ముంబయి-బెంగళూరు జాతీయ రహదారిని ఆందోళనకారులు అడ్డగించారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో రైలు పట్టాలను దిగ్బంధించారు. పట్టాలపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. అంతకుముందు, మరాఠా రిజర్వే షన్లకు మద్దతు కోరుతూ నిరసనకారులు ఎమ్మెల్యేల ఇళ్లకు నిప్పు పెట్టారు.

# కేసీఆర్‌ను గద్దె దించాలంటే కలసికట్టు పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

ఆయన కాంగ్రెస్‌లో చేరడంతో తెలంగాణ ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ రావాలనే ప్రజల ఆకాంక్షకు వివేక్ చేరిక బలాన్నిస్తుందని రేవంత్ వ్యాఖ్యానించారు. కాగా ఎన్నికల సమయంలో బీజేపీకి వరుస షాకులు తగులుతున్నాయి. తాజాగా మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి ఆ పార్టీకి రాజీనామా చేశారు. బీజేపీకి రాజీనామా చేసిన మాజీ ఎంపీ వివేక్‌తో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున ఖర్గే ఫోన్ చేసి మాట్లాడారు. 'తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన మీలాంటి వాళ్లు కాంగ్రెస్‌లోకి రావాలని కోరారు' ఖర్గే ఆహ్వానం మేరకు ఇవాళ నోవాటెల్‌లో రాహుల్ గాంధీని కలిసి పార్టీలో చేరారు.

# ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

- కలెక్టర్ పమేలా సత్పతి




మానకొండూర్, నవంబర్ 01, (మనం న్యూస్): ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల విధులను నిర్భయంగా, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఉద్యోగులు ఎన్నికల కమీషన్ పరిధిలో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. నిర్ణీత సమయానికి నివేదికలు సమర్పించాలని తెలిపారు. ఆయా టీమ్ లకు పలుమార్లు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని, ఏమైనా సందేహాలు ఉంటే శిక్షణ తరగతుల సమయంలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతీ ఒక టీమ్ అప్రమత్తంగా ఉండాలని, ప్రతీ అంశాన్ని వీడియో గ్రఫీ చేయాలని, నగదు, మద్యం రవాణా జరుగుతున్న దృష్ట్యా బార్డర్ చెక్ పోస్టుల వద్ద వాహనాల కదలికలను పరిశీలించి తనిఖీలు నిర్వహించాలని అన్నారు. అనధికారికంగా 50 వేల నగదు కన్న ఎక్కువ ఉంటే సీజ్ చేయాలని, ఆధారాలు లేని నగదు10 లక్షల కంటే ఎక్కువ ఉంటే ఇన్ కంటాక్స్ అధికారులకు తెలియజేయాలని అన్నారు. తనిఖీల్లో భాగంగా సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విధులు నిర్వహించాలని అన్నారు. నిఘాను పటిష్టపరచాలని తెలిపారు. సి విజిల్ యాప్ ను ప్రతీ ఒక్కరు డౌన్ లోడ్ చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. పోటీ చేసే అభ్యర్థి ఖర్చు 40 లక్షలు మించకూడదని, ఎక్కువ ఖర్చు అయిన యెడల డిస్ క్వాలిఫై అవుతారని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులను ఎక్స్పెండిచర్ టీమ్‌లు మూడు సార్లు తనిఖీ చేయాలని తెలిపారు. ప్రతీ అభ్యర్థికి షాడో రిజిస్టర్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఖర్చు చేసే మెటీరియల్‌కు సంబంధించి ప్రతీ ఒక్క ఐటం కు రేటు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఫిక్స్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రచారానికి సంబంధించిన కరపత్రం, పోస్టర్లు, ఫ్లెక్సీ లు, సోషల్ మీడియా, లోకల్ ఛానల్ వంటి వాటిలో ప్రచారం, ప్రింటింగ్ నిర్వహించే ముందు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతి పొందాలని తెలిపారు. వివిధ పార్టీల వారు కరపత్రాలను పంపిణీ చేస్తున్నారని, వాటిపై ప్రింటర్, పబ్లిషర్, ప్రతుల సంఖ్య వంటివి ప్రచురించడం లేదని దృష్టికి వచ్చిందని, అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆడిట్ అధికారిణి స్వప్న మాట్లాడుతూ, నివేదికలు సక్రమంగా ప్రతీ టీమ్ నిర్వహించే విధంగా చూడాలని, రోజువారీ ఖర్చుల నివేదికలు క్రోడీకరించి పూర్తి సమాచారాన్ని ఎన్నికల కమీషన్ కు సమర్పించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, మాస్టర్ శిక్షకులు తిరుపతి, సుధీర్, డిప్యూటీ సిఈఒ రఘువరన్, జిల్లా ఆడిట్ అధికారిణి సుజాత, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్.భీమ్ కుమార్, వివిధ టీమ్‌ల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తా

- నేను పక్కా లోకల్.. భయపడకండి అండగా ఉంటా
- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్



జమ్మికుంట, నవంబర్ 1, (మనంన్యూస్): 40 ఏళ్ల కాంగ్రెస్ చరిత్రను తిరగ రాస్తానని, హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తా నని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్ లో బుధవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో పలు పార్టీల నుండి విద్యార్థి సంఘం నాయకులు యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనుపక్కా లోకల్ అని భయపడకండని తను అండగా ఉంటానని విద్యార్థి సంఘ నాయకులకు యువతకు ఆయన భరోసా ఇచ్చారు. అన్న అంటే నేనున్నానంటూ మీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని ఆయన తెలిపారు. 30 రోజులు నాకోసం కష్టపడండి 30 సంవత్సరాలు మీకోసం నేను కష్టపడతానని ఆయన యువత విద్యార్థి సంఘ నాయకులను కోరారు. యువత ఆశయ సాధన కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. గ్రూప్-1 గ్రూప్-2 పరీక్షల నిర్వహణలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని పరీక్షలను రద్దు చేసి విద్యార్థుల జీవితాలతో తెలంగాణ ప్రభుత్వం చెలగాటం ఆడిందని ఆయన ఆరోపించారు. యువ వికాసం అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టి ఐదు లక్షలు విద్యార్థులకు అందిస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను మేనిఫెస్టోలో పెట్టిందని వాటిని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఇంటింటికి ప్రచారం చేయాలని ఆయన తెలిపారు. నీళ్లు నిధులు నియామకాలు పేరుతో ఏర్పడ్డ తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం వాటితుంగలో తొక్కిందని విమర్శించారు. యువత భవిష్యత్తు కోరి వారికోసం తెలంగాణ తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు. విద్యార్థుల,యువత కోసం ప్రతి మండలంలో స్టడీ సెంటర్ లైబ్రరీ లైబ్రరీలలో ఆన్లైన్‌లో ఎగ్జామ్స్‌ని నిర్వహించే విధంగా చేస్తానని రిసోర్స్‌ని ఏర్పాటు చేస్తానని అన్నారు. రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏందని హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అబ్జర్వర్ నాగ మధు జిల్లా కిసాన్ సెల్ మాజీ అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాణి సాయిని రవి పూదరి రేణుక శివకుమార్ గౌడ్ కసబోజుల వెంకన్న ఎండి ఇమ్రాన్ ఎండి సలీం ఏండి సజ్జాద్ సుంకరి రమేష్ పింగిలి రాకేష్ పుల్లూరి సదానందం అన్నం ప్రవీణ్ పర్లపెల్లి నాగరాజు విద్యార్థి నాయకులు యూత్ నాయకులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సంక్షేమ ఫలాలే గెలిపిస్తాయి

- సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి



ఎల్లారెడ్డిపేట, నవంబర్ 01, (మనం న్యూస్): పదేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తాయని సింగిల్ విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి అన్నారు. సిరిసిల్ల బీఆర్ ఎస్ అభ్యర్థి కల్వకుంట తారక రామారావు గెలుపు కోసం ఎల్లారెడ్డిపేటలోని 12 వ వార్డులో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఎంపిటీసీ సభ్యురాలు ఎలగందుల అనసూయ నర్సింలు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్ గెలుపు కోసం కార్యకర్తలు అందరూ సైనికుల్లాగా పనిచేయాలని కోరారు. సిఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలతోపాటు మేనిఫెస్టో కాపీలను ఇంటింటికీ ప్రచారం చేస్తున్నామని.. ఎక్కడకు వెళ్లినా భారీగా స్పందిస్తున్నారని తెలిపారు. ఇదంతా కేసీఆర్ పాలన వల్లే అని పేర్కొన్నారు. సిరిసిల్లలో జరిగిన అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రకటించిన మేనిఫెస్టోలను ఎవరు అమలు చేస్తారో నమ్మకం లేదని.. కాబట్టి వారిని ప్రజలునమ్మే పరిస్థితులు లేవన్నారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన మెనిపేస్టో పట్ల ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు హాసన్ బాయి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి, ఎఎంసి డైరెక్టర్ మెండె శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జగన్ రెడ్డి, పోచయ్య గారి లింగారెడ్డి, నాగుల ప్రదీప్ గౌడ్, జాఫర్ షరీఫ్, గంట వెంకటేష్ గౌడ్, భాస్కర్ రెడ్డి, బాబు, గణేష్, ఉదయ్, సతీష్,సుంకి భాస్కర్, తిరుపతి, వెంకటేష్, మద్దుల తిరుపతి రెడ్డి, జూబేర్, బీపేట మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

పెద్దపల్లి, నవంబర్ 01, (మనం ప్రతినిధి): పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,ప్రారంభించారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కనీస మద్దతు ధర గ్రేడ్ ఏ రకానికి రూ.2203/, కామన్‌రకం ధాన్యానికి రూ.2183=00 లకు ఒక క్వింటాలుకు ధర నిర్ణయించబడినదని, జిల్లాలో 31వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని రైతులు దళారులు, ఇతరులకు తక్కువ ధరకు అమ్ముకోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో తమ ధాన్యాన్ని అమ్ముకుని కనీస మద్దతు ధర పొందాలని కలెక్టర్ కోరారు. ఈకార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్‌రెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల, డిసిఎంఎస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిజినెస్ మేనేజర్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, పెద్దపల్లి కార్యదర్శి పృథ్వీరాజ్, మార్కెట్ కమిటి సిబ్బంది, రైతులు, హమాలీలు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల త్యాగాలు వెలకట్టలేనివి

- యువతకు ఉపాధి కోసం మంత్రి కేటీఆర్ కృషి
- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ




వేములవాడ, నవంబర్ 1, (మనం న్యూస్): సమస్యలే లేని విధంగా మిడ్ మానేర్ ముంపు గ్రామాలను తీర్చిదిద్దుతానని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు అన్నారు. గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా బుధవారం వేములవాడ అర్బన్ మండలంలోని ఆరెపల్లి, సంకేపల్లి, రుద్రవరం ఆర్ అండ్ ఆర్ కాలనీలో జడ్పీ చైర్ పర్సన్ అరుణ-రాఘవ రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు గ్రామాలతో తనకు విడదీయలేని అనుబంధం ఉందని, ముంపు గ్రామాల ప్రజల కడుపులోని ఆవేదన అర్థమవుతుందన్నారు. డ్యామ్ నిర్మాణం పూర్తయి ఏండ్లు గడుస్తున్నా సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు కు గుండె కాయ వంటి మిడ్ మానేరు జలాశయంతో లక్షలాది ఎకరాలకు సాగునీరు, చాలా గ్రామాలకు త్రాగు నీరు అందుతుందన్నారు. నిర్వాసితుల త్యాగాలు వెలకట్టలేనివని,గ్రామాలు కోల్పోవడంతో ఉపాధి కోల్పోయిన యువత కొరకు మంత్రి కేటీఆర్ పాత చీర్లవంచ, చింతల్ ఠాణాల్లో రూ. 600కోట్లతో అమెరికా సాయంతో చేపల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.దీంతో సుమారు 6వేల మందికి ఉపాధి అవకాశం కలుగుతుందన్నారు.రాబోయే రోజుల్లోనూ యువతకు మరింత ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే బీడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అభివృద్ధి చేయాలని ఆశయంతో ప్రజల కష్టాల్లో పాలుపంచుకొని, సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వస్తున్నానని, ఈ క్రమంలో సంకేపల్లి గ్రామంలో ఇటీవలే 45మంది ఇండ్ల పట్టాలు రావడానికి కృషి చేశానని పేర్కొన్నారు. ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికై ఎప్పటికప్పుడు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, సంబంధిత అధికారులతో మాట్లాడటం జరుగుతుందని, ఇప్పటికే రూ.14కోట్లు వచ్చి ఉన్నాయని, మరో రూ.28 కోట్లు కేటాయిస్తే ముంపు గ్రామాల్లోని సమస్యలన్నీ పరిష్కారమవుతాయని తెలిపారు. కాంగ్రెస్ కు ఓటేస్తే మళ్లీ చీకటి రోజులు వస్తాయని, రాష్ట్రంలో రక్తపాతం మొదలవుతుందని, రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలన్న, ప్రజల బ్రతుకులు మారాలన్న సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వస్తున్న తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే ముంపు గ్రామాల సమస్యలను మొదటి ప్రాధాన్యతగా తీసుకొని ఏడాదిలోపు సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీపీ బూర వజ్రమ్మ-బాబు, వైస్ ఎంపిపి ఆర్.సి రావు, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, సర్పంచ్ లు ఇటిక్యాల నవీన- రాజు, జింక సునీత, ఊరడి రామ్ రెడ్డి, వెంకట రమణారావు, రేగులపాటి రాణి, రంగు సత్తెమ్మ-రాములు, ఎంపిటిసిలు వనపర్తి దేవరాజ్, గాలిపల్లి సువర్ణ-స్వామి గౌడ్, సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, ప్యాక్స్ చైర్మన్లు రేగులపాటి కృష్ణ దేవరావు, తిరుపతి రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఊరడి ప్రవీణ్, నాయకులు సిలువేరి మల్లేశం, మెడికల్ రాజిరెడ్డి, కాసర్ల అరుణ్, నరేష్ పటేల్, రాము, పర్శరాములు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను నిర్భయంగా, పారదర్శకంగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారిణి షేక్ యాస్మీన్ బాషా

జగిత్యాల, నవంబర్ 01, (మనం న్యూస్): ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఉద్యోగులు నిర్భయంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. బుధవారం రోజున ఐడిఒసిలోని సమావేశ మందిరంలో మాడల్ కోడ్, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, వివిటి, విఎస్టి సహాయ ఖర్చుల టీమ్ లకు శిక్షణ తరగతి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల విధులను నిర్భయంగా, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఉద్యోగులు ఎన్నికల కమీషన్ పరిధిలో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. నిర్ణీత సమయానికి నివేదికలు సమర్పించాలని తెలిపారు. ఆయా టీమ్ లకు పలుమార్లు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని, ఏమైనా సందేహాలు ఉంటే శిక్షణ తరగతుల సమయంలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతీ ఒక టీమ్ అప్రమత్తంగా ఉండాలని, ప్రతీ అంశాన్ని వీడియో గ్రఫీ చేయాలని, నగదు, మద్యం రవాణా జరుగుతున్న దృష్ట్యా బార్డర్ చెక్ పోస్టుల వద్ద వాహనాల కదలికలను పరిశీలించి తనిఖీలు నిర్వహించాలని అన్నారు. అనధికారికంగా 50 వేల నగదు కన్న ఎక్కువ ఉంటే సీజ్ చేయాలని, ఆధారాలు లేని నగదు10 లక్షల కంటే ఎక్కువ ఉంటే ఇన్ కంటాక్స్ అధికారులకు తెలియజేయాలని అన్నారు. తనిఖీల్లో భాగంగా సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విధులు నిర్వహించాలని అన్నారు. నిఘాను పటిష్టపరచాలని తెలిపారు. సి విజిల్ యాప్ ను ప్రతీ ఒక్కరు డౌన్ లోడ్ చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. పోటీ చేసే అభ్యర్థి ఖర్చు 40 లక్షలు మించకూడదని, ఎక్కువ ఖర్చు అయిన యెడల డిస్ క్వాలిఫై అవుతారని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులను ఎక్స్పెండిచర్ టీమ్ లు మూడు సార్లు తనిఖీ చేయాలని తెలిపారు. ప్రతీ అభ్యర్థికి షాడో రిజిస్టర్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఖర్చు చేసే మెటీరియల్‌కు సంబంధించి ప్రతీ ఒక్క ఐటంకు రేటు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఫిక్స్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రచారానికి సంబంధించిన కరపత్రం, పోస్టర్లు, ఫ్లెక్సీ లు, సోషల్ మీడియా, లోకల్ ఛానల్ వంటి వాటిలో ప్రచారం, ప్రింటింగ్ నిర్వహించే ముందు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతి పొందాలని తెలిపారు. వివిధ పార్టీల వారు కరపత్రాలను పంపిణీ చేస్తున్నారని, వాటిపై ప్రింటర్, పబ్లిషర్, ప్రతుల సంఖ్య వంటివి ప్రచురించడం లేదని దృష్టికి వచ్చిందని, అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆడిట్ అధికారిణి స్వప్న మాట్లాడుతూ, నివేదికలు సక్రమంగా ప్రతీ టీమ్ నిర్వహించే విధంగా చూడాలని, రోజువారీ ఖర్చుల నివేదికలు క్రోడీకరించి పూర్తి సమాచారాన్ని ఎన్నికల కమీషన్ కు సమర్పించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, మాస్టర్ శిక్షకులు తిరుపతి, సుధీర్, డిప్యూటీ సిఈఒ రఘువరన్, జిల్లా ఆడిట్ అధికారిణి సుజాత, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్.భీమ్ కుమార్, వివిధ టీమ్ ల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు భరోసా ఇస్తున్న షీటీమ్స్

- విద్యాసంస్థల వద్ద నిరంతరం నిఘా
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 01, (మనం న్యూస్): షీటీమ్స్ తో మహిళలు, బాలికలు, విద్యార్థినిలు వేధింపులకు గురైనట్లయితే వెంటనే జిల్లా షీటీమ్ నెంబర్ 8712656425 లేదా డయల్ 100 కు పిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ తెలిపారు.షీ టీమ్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున పలు పాఠశాలల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెలలో జిల్లాలో షీ టీమ్ సిబ్బంది మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న పోకిరీలను అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రులు సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించమన్నారు. వచ్చిన పిర్యాదులలో ఎఫ్ఐఆర్లు 06,03 పెట్టి కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.అంతే కాకుండా షీ టీం బృందం జిల్లాలో 105 అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందనీ, జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో,ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్‌లపై నిత్యం అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు.షీ టీమ్స్ సిబ్బంది ప్రతిరోజు పాటశాలను, కళాశాలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులకు బాలికలకు షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఈవిటిజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర అంశాలు, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాలు, సైబర్ క్రైమ్స్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుక్మతల గురించి సమాజంలో జరుగు తున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.

## భూమిపై పెట్టుబడి బంగారు భవిష్యత్తుకు భరోసా

- పోలం మల్లేశ్ యాదవ్



తిమ్మాపూర్, నవంబరు 1, (మనం న్యూస్): భూమి మీద పెట్టుబడి ముందు తరాలకు రాబడి' నినాదం తో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ట్లు మిత్ర రియల్ ఎస్టేట్ ప్రొప్రైటర్ పోలం మల్లేశ్ యాదవ్ అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ లోని మిత్ర రియల్ ఎస్టేట్ ప్రధాన కార్యాలయంలో పెట్టుబడి పై కస్టమర్లతో నిర్వ హించిన అ వగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ...నేటి ఆధునిక యు గంలో జనాభా పెరుగుదల తో పాటు విస్తరిస్తున్న పట్టణీకరణలో పేదలు, సామాన్య ప్ర జలు ఆర్థిక ఎదుగుదలకు ఉద్యోగ, ఉపాధి, వ్యాపార రంగాలలో ఎంతో కష్టపడి డబ్బులు సంపాదించి కుటుంబ అ వసరాల ను తీర్చుకుంటూ ప్రతి నెల కొంత మొత్తంలో డబ్బులను జమ చేసి భవిష్యత్ అవసరాలు, వారి పిల్లలకు ఆర్థిక భరోసా క ల్పించే విధంగా స్థిరాస్తిని కొనుగోలు చేస్తూ ఉంటారు. అలాంటి కష్టపడి సంపాదించిన డబ్బును భవిష్యత్తు అవసరాలకు పెట్టిన పెట్టు బడి డబ్బులు రెట్టింపు అయ్యే విధంగా ఎంతో ఆలోచించి నిర్ణయా లు తీసు కోవడం సహజం. కావున కస్టమర్లు తన పై ఉంచిన నమ్మ కంతో మీ పెట్టుబడులపై మీకు నమ్మ కమైన భరోసా నిస్తూ పిల్లల భవిష్యత్తుకు ఆర్థిక అండగా, లాభం చేకూర్చే విధంగా 'భూమి మీ ద పెట్టుబడి ముందు తరాలకు రాబడి' నినాదంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నట్లు మిత్ర రియల్ ఎస్టేట్ ప్రొప్రైటర్ మల్లేశ్ యా దవ్ తెలిపారు. తిమ్మాపూర్ మండలంతో పాటు కరీంనగర్, సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్లాట్లు, భూములు అమ్మ కాలు జరుపుతున్నామని, భూమిపై పెట్టుబడి స్వల్ప కాలంలో హెచ్చుతగ్గులు ఉన్నా దీర్ఘకాలంలో మంచి రాబడి ఇస్తుంద న్నారు. ప్రస్తుతం రేణిగుంట, గొల్లపల్లి తోపాటు ఇతర ప్రాంతా ల్లోనూ వెంచర్లు వేసినట్లు చెప్పారు. అవసరం ఉన్నవారు నేరుగా గాని, ఈ ఫోన్ ద్వారా గాని సంప్రదించవచ్చునన్నారు.

## నామినేషన్ ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి చేయాలి



పెద్దపల్లి, నవంబర్ 01, (మనం ప్రతినిధి): అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్ల స్వీకరించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు జే.అరుణశ్రీ, శ్యాం ప్రసాద్‌లాల్‌లతో కలిసి రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో నామినేషన్ ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదలవుతుందని, నవంబర్ 3 నుండి రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంద ని, ఈసందర్బంగా నామినేషన్‌ల ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతా వరణంలో నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచిం చారు. నామినేషన్ ఫారంలు ఆన్ లైన్‌లో, రిటర్నింగ్ అధికారి కార్యాల యంలో అందుబాటులో ఉంటాయని, అభ్యర్థి నూతన ఫోటో, అఫిడ విట్ తో సహా నామినేషన్ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ సమర్పించే సమయంలో అభ్యర్థికి ఎన్నికల కమీషన్ నిబంధనలు, ఎన్నికల ఖర్చు వివరాలు, రేట్ చార్జ్, ఎన్నికల వ్యయ రిజిస్టర్‌లు, ఓటరు జాబితా సంబంధించిన పూర్తి సమాచారం అందజేయాలని, నామినేషన్ కి వచ్చే సమయంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయం 100మీటర్ల పరిదిలో ఎలాంటి ర్యాలీలు చేయడానికి వీ లు లేదని కలెక్టర్ తెలిపారు. మనకు ప్రతిరోజు వచ్చే నామినేషన్ వివ రాలు నోటిస్ బోర్డుపై ప్రదర్శించాలని, అభ్యర్థుల యొక్క అఫిడవిట్‌ను ఎవరైనా సవాల్ చేస్తూ కౌంటర్ దాఖలు చేస్తే ఆవివరాలు సైతం నోటీసు బోర్డులో ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద అవసరమైన భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. స్వతంత్ర అ భ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అప్రమత్తంగా వ్యవహ రించాలని, నామినేషన్ సమర్పించే సమయంలో అభ్యర్థి తన పేరును బ్యాలెట్ పేపర్‌పై తెలుగులో తప్పనిసరిగా ఎలా రాయాలో తెలియజే యాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ అంశంపై రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ముందస్తుగా డ్రైరన్ నిర్వహించాలని, మ్యాన్యువల్స్ సంపూర్ణంగా చదవాలని, ఎవరికి పక్షపాతం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఈసమావే శంలో రిటర్నింగ్ అధికారులు మధుమోహన్, హను మా నాయక్, అసి స్టెంట్ రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సిసెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# వేద విద్య సృష్టిని రక్షిస్తుంది

- వేద విద్యను రక్షించడానికి పరమాత్ముడు మత్స్యావతారం ఎత్తాడు
- జిల్లాకు ఒక వేద సభ ఉండాలి
- జిల్లాకు ఒక వేద సభ ఉండాలి
- తెలంగాణ ప్రభుత్వం ఎంతో తోడ్పాటు అందిస్తుంది
- శ్రీ జనార్ధనానంద సరస్వతి స్వామి ట్రస్ట్ చైర్మన్ సాయినాథ శర్మ





మంథని,నవంబర్ 01, (మనం న్యూస్): వేద విద్య సృష్టిని రక్షిస్తుందని దేశాన్ని సుభిక్షంగా ఉంచుతుందని శ్రీ జనార్ధనా నంద సరస్వతి స్వామి సంస్థ ట్రస్ట్ చైర్మన్ దూములూరి సాయినాథ శర్మ తెలిపారు. బుదవారం నృసింహ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేదమును రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. వేదమును రక్షించడానికి పరమాత్ముడు ముత్యావతారం ఎత్తాడని ఒక్కరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. వేదమును రక్షించడానికి పరమాత్ముగు ముత్యావతారం ఎత్తాడని ఆయన తెలిపారు. ఘనపాటల సంఖ్య చాలా తగ్గిపోయిందని గణాపాటులను తయారుచేసే సంకల్పంతో ఈ సంస్థ పనిచేస్తుందన్నారు. జిల్లాకు ఒక వేద ఉండాలని వేదం ధర్మాన్ని రక్షిస్తుందని ఆయన పేర్కొన్నారు. వేద గడ్డగా మంత్రపురిగా ప్రసిద్ధిగాంచిన మంథణిలో ఈ సభ ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ సభలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం రోజున మంథని పురవీధుల గుండా శోభాయత్ర నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వేదం చదువుకున్న విద్యార్థులందరికీ కూడా మంథనిలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్,సింగారెడ్డి,భద్రాచలం తదితర ప్రాంతాల నుండి వేద పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులందరికీ ఇక్కడ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇక్కడికి వచ్చిన విద్యార్థులు పదో తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యను అభ్యసించిన వారెన్నారు. వీరికి ప్రభుత్వం ఎలాంటి వేద విద్య పరీక్షలు నిర్వహించదని అలాంటివారికి వేద విద్యలో గుర్తింపులో సర్టిఫికెట్ ఎంతో అవసరమన్నారు. అలాంటి వారికి గుణాపాటిగా గుర్తింపు ఇవ్వాలని సదువుద్దేశంతో శ్రీ జనార్ధనానంద సరస్వతి స్వామి ఈ పరీక్ష నిర్వహిస్తుందన్నారు. ఈ పరీక్షలు నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో తోడ్పాటున అందిస్తుందని ఆయన కొనియాడారు. అలాగే మంథనిలో ఈ సభ ఏర్పాటు చేసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం ఐదు లక్షలు గ్రాంట్ మంజూరు చేసిందని గుర్తు చేశారు. ట్రస్ట్ కార్యదర్శి బ్రహ్మానంద శర్మ మాట్లాడుతూ గతంలో వేద విద్యార్థులు పరీక్షలు రాయడానికి రాజమండ్రి వెళ్లేవారని అలాంటి వారికి మంథనిలో పరీక్షలు నిర్వహించాలని తలంపుతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. 2002 లో ఈ పరీక్షల నిర్వహణ ప్రారంభమైందని 2006 లో మంథణిలో 60 మంది పరీక్షలు రాసినట్లు ఆయన తెలిపారు. 2023 లో నిర్వహిస్తున్న ఈ పరీక్షలకు 500 మంది పైచిలుకు విద్యార్థులు ఇక్కడికి వచ్చారని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో గట్టు నారాయణ గురూజీ, సీతారామ సేవా సదన్, అధ్యక్షుడు హరిబాబు, నల్లగొండ హరి, శశి భూషణ్,దుద్దిల్ల గణపతి, పల్లి ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు సిఎంపిఎఫ్ చీట్టిలు ఇవ్వాలని వినతి పత్రం

- సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఆకుల వెంకన్న



రామగిరి, నవంబర్ 01, (మనం న్యూస్): సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సిఎంపిఎఫ్ చీట్టిలు ఇవ్వాలని గోదావరిఖనిలో రీజినల్ కమిషనర్ పచ్చోరిని కలిసిన సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు బందు అశోక్, వనిత ప్రతం అందజేశారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ ఈ నెలలో కాంట్రాక్ట్ కార్మికులు అందరికీ సిఎంపిఎఫ్ చీట్టిలు అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పులిపాక రమేష్, శనిగరపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండలంలో ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరామర్శ



రామగిరి,నవంబర్ 01, (మనం న్యూస్): బుధవారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కండె పోశం తల్లి గట్టమ్మ అనారోగ్యంతో ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు,వీరి వెంట మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతియాదవ్, పన్నూరు ఎంపిటిసి టు కొప్పుల గణపతి, నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం



సిర్పూర్ టి, నవంబర్ 01, (మనం న్యూస్): కోనేరు కొనప్పను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ సిర్పూర్ మండల బిఆర్ఎస్ నాయకులు మండలంలోని వెంకట్రావుపెట్ గ్రామంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందిందని, మరోసారి అవకాశమిస్తే మరింత అభివృద్ధి అవుతుందని ప్రజలకు వివరిస్తు, ఎమ్మెల్యే కోనప్పను మరోసారి గెలిపించుకోవాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో యాదగిరి బ్రహ్మయ్య, ఖిజార్ హుస్సేన్, సోహైల్ అహ్మద్, ఈర్ల సత్యనారాయణ, బొమ్మన శ్రీనివాస్, నజర్,ప్రసాద్, ఇఫ్ఫాత్,శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు

## ప్రేమ వివాహం... ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

- ఇంటింటా కేసీఆర్ మేనిఫేస్టో ప్రచారం



రామగిరి,నవంబర్ 01, (మనం న్యూస్): రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో బుధశారం నాడెం రాజశేఖర్,సిద్దిపేటకు ప్రాంతానికి చెందిన సుస్మితతో ప్రేమ వివాహం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటా మేనిఫెస్టో ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా ప్రచారానికి వెళ్లి, వారిని ఆశీర్వదించారు. అదేవిధంగా బిఆర్ఎస్ అధ్యక్షుడు బాద్రపు ప్రశాంత్‌రావు ఆధ్వర్యంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, ఉపసర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి గడపగడపకు వెళ్లి ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాలను వివరించారు. మంథనిలో ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు ఉష కెక్కర్ల, కొవ్వూరి సురేష్, ఉడుత శంకర్, బోంగురాల రవి, వేగోలపు మల్లయ్య, ఉనుకొండ మధుకర్‌రావు, బిఆర్ఎస్ నాయకులు బర్ల శ్రీకాంత్, సందవేన కుమార్, బొగే సతీష్,కండె కిష్టయ్య, బైన ఓదెలు, పబ్బ రాజ మొగిలి, ధర్మల సంజీవ్ కుమార్, బెజ్జాల రాములు, జక్కుల ఆశాలు,అబ్బ నరేష్,అబ్బ సురేష్, దాసరి మాణిక్‌సాయి, నగునూరి శ్రీనివాస్, ఇజ్జాగిరి సంపత్, సల్వాల చింటూ, బాద్రాపు కృష్ణ, పేంచాలా అభిలాష్, పానగంటి ప్రశాంత్, ముక్కెర అక్షయ్, గడ్డం రాజ్‌దీపు, పబ్బ సాహిత్, దాసరి రవి, కొరండ్ల కార్తికేయ, బెజ్జల మల్లేష్, లింగాల వినోద్, కేశవేన మల్లేష్, విష్ణు భక్తుల రాజు, విష్ణు భక్తుల వంశీ, బుదారపు వినయ్, కలికోట వెంకటేష్, శఫీక్, అబ్బ చంద్రయ్య, కలికొట రాజేశం, సల్వాల కొమురయ్య, సల్వాల ఐలయ్య, ఉడుత కొమురయ్య, జక్కుల కొమురయ్య, బెజ్జాల రాములు, ముక్కెర మనిదీపు, ధర్మల శారద, సల్వాల మల్లమ్మ, సల్వాల కోమాలత, సల్వాల కొమురమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ప్రారంభించిన కునారం కాంగ్రెస్ నాయకులు



కాల్వశ్రీరాంపూర్, నవంబర్ 01, (మనం న్యూస్): బుధవారం కూనారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని గ్రామంలోని జగదాంబ మాత ఆలయంలో పూజ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించారు. అనంతరం స్వర్గీయ గీట్ల ముకుందరెడ్డికి నివాళి అర్పించి ర్యాలీగా అంబెడ్కర్ చౌక్ చేరుకొని డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల 03 ప్రకారం ఏర్పాటు కాబడిన రాష్ట్రాన్ని దోపిడి దొంగల పాలన నుండి విమిక్తి గావించాలని పిలుపునిచ్చారు. ర్యాలీ కొనిసాగిస్తూ బాబు జగజీవన్ రామ్ కూడాలికి చేరుకొని మహనీయుల ఆధార్షాలతో పారదర్శకమైన పాలన కాంగ్రెస్ అందింస్తుంది అని, కాంగ్రెస్ పార్టీ చేతిగుర్తుకు ఓటు వేసి చింతకుంట విజ్జన్న ను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు సాధనవేనా రాజేశ్వరి కొమురయ్య, మాజీ సర్పంచ్ డొనికెన మొగిలి,వార్డు సభ్యులు ఎడెల్లి పద్మ మొండయ్య, కోట కుమార్, మండల సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కవ్వంపల్లి శ్రీకాంత్, యువజన అధ్యక్షులు పెండం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు దొమ్మటి రాజయ్య, కొట్టె శంకర్, మీసాల కుమార్, బంధారపు మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలతో తస్మాత్ జాగ్రత్త

- రూరల్ సిఐ కృష్ణ కుమార్



వేములవాడ, నవంబర్ 01, (మనం న్యూస్): సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోయి టెక్నాలజీని వాడుకొని నేరగాళ్లు ప్రజల డబ్బులు దోచుకుంటున్నారని వేములవాడ రూరల్ సీఐ కృష్ణ కుమార్ తెలిపారు. వాట్సాప్, ఫేస్బుక్, ఇతర యాప్లు, లింకులు, ఈ మెయిల్లలో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులు అప్రమత్తమై నేరాల నియంత్రణపై దృష్టిపెట్టామన్నారు. ప్రజలు, విద్యార్థులు, యువకులు వారి ఉచ్చులో పడకుండా విస్తృతంగా పోలీసులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణ కుమార్ మాట్లాడుతూ అనవసర లింక్లను క్లిక్ చేయడంతో కలిగే అనర్థాలు, నష్టాలపై వివరించారు. గుర్తుతెలియని, అపరిచిత వ్యక్తులతో ఫోన్కాల్స్, వాట్సాప్, ఫేస్బుక్, చాటింగ్కు దూరంగా ఉండాలని, ఓటీపీలు వస్తే ఎవరికీ చెప్పవద్దని సూచించారు. సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలకు పదేపదే హెచ్చరిస్తున్నా కొందరు అమాయకులు వారి ఉచ్చులో పడి జేబులు గుల్ల చేసుకుంటున్నారని తెలిపారు. సోషల్ మీడియా వేదికగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. లాటరీలు, రివార్డులు, జాబ్స్, కమీషన్లు, డిస్కౌంట్ల పేరుతో సులభంగా డబ్బు సంపాదించుకోవచ్చని ప్రజలకు ఆశచూపి, నిలువునా ముంచుతున్నారని అన్నారు. సైబర్ నేరగాళ్ల కొత్త తరహాలో మోసాలకు పాల్పడుతున్నారని వీటిపై విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉంటూ ఆన్లైన్, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దని పలు సూచనలు తెలియజేశారు. అంతేకాకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ ఆన్లైన్ మోసాలే కాకుండా సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహనా కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాజం, సైబర్ కానిస్టేబుల్ రాజశేఖర్, సతీష్, హోమ్ గార్డ్ మల్లేశం, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి బూత్ అధ్యక్షుల సమావేశం



మానకొండూర్, నవంబర్ 01, (మనం న్యూస్): మానకొండూర్ మండలం గట్టుదుదనపల్లి, చంజర్ల గ్రామాలలో బిజెపి మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో బుధవారం పోలింగ్ బూత్ అధ్యక్షులతో ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి హాజరై పార్టీ పరిస్థితులు, రాబోయే ఎన్నికల్లో విజయం సాధించేందుకు అనుసరించాల్సిన వ్యూహం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఇంచార్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, మండల కార్యదర్శి అసరి రమేష్ యాదవ్, ఆదిమూలం శ్రీనివాస్, చంజర్ల శక్తికేంద్ర ఇన్చార్జి ఎదులాపురం అశ్విన్ తేజ, చంజర్ల బూత్ అధ్యక్షులు సింగిరెడ్డి రమణారెడ్డి, బోల్లబత్తుల సదానందం, పెద్దూరుపల్లి భూత్ అధ్యక్షులు తంగళ్ళపల్లి సంపత్, గట్టుదుధనపల్లి భూత్ అధ్యక్షులు కోల శ్రీనివాస్, పెంచాల సాగర్ రావు, మంద శ్రీనివాస్, మరియు కార్యకర్తలు ఆకుల నాగరాజు, విజయ్, అనిల్,కుమార్ పాల్గొన్నారు.

## బాధితుడికి సెల్‌ఫోన్ అందజేత



సిర్పూర్ టి, నవంబర్ 01, (మనం న్యూస్): సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసిన సెల్‌ఫోన్‌ను ఎస్ఐ దీకోండ రమేశ్. బుధవారం స్థానిక పోలిసుస్టేషన్‌లో బాధితుడు డోంగ్రి కుషాబ్రావ్కు అప్పగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులు ఏవరైన సెల్ ఫోన్ పోగోట్టుకున్నట్టైతే సీఈ ఐఆర్ పోర్టల్లో వివరాలనుపొందుపర్చాలనీ సూచించారు. రికవరీ చేసిన సెల్ఫోన్ విలువ సుమారు. రూ 11 వేలు ఉంటుందన్నారు.

## ఎన్నికల శంఖారావానికి బయలుదేరిన కౌశిక్‌రెడ్డి



వీణవంక, నవంబర్ 01, (మనం న్యూస్): రాష్ట్రప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి బుధవారం మండల కేంద్రంలోని తన నివాసంలో గోమాతకు పూజలు చేసిన అనంతరం తన సతీమణి శాలిని రెడ్డి కౌశిక్‌రెడ్డికి నుదిటిన వీరతిలకందిద్దగా ఎన్నికల శంఖారావం పూరించడానికి మొదటగా కమలాపూర్ మండలంలోని గోపాల్ పూర్ గ్రామానికి నాయకులు, కార్యకర్తలతో కలిసి బయలుదేరి వెళ్లేముందు ఆయన మాట్లాడుతూ నియోజక వర్గాన్ని కోట్లాది రూపాయాలతో అభివృద్ధి చేశానని, ఈ ఎన్ని కల్లో తనను గెలిపించాలని, ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమం త్రి కెసీఆర్‌తో మాట్లాడి నియోజకవర్గానికి వెయ్యి కోట్ల రూపా యాల నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, జడ్పిటిసి వన మాల సాధవరెడ్డి, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గెలుపులో దివ్యాంగులదే ప్రధాన పాత్ర

- కారును పోలిన గుర్తులతో అప్రమత్తంగా ఉండాలి
- ఎమ్మెల్సీ ఎల్.రమణ



జగిత్యాల, నవంబర్ 01, (మనం న్యూస్): బీఆర్ఎస్ గెలుపులో దివ్యాంగులదే ప్రధాన పాత్ర అని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ అన్నారు. జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో జగిత్యాల నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ మంత్రి రాజేశంగౌడ్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగులకు 4వేల పెన్షన్ అందిస్తున్న సర్కారు కేసీఆర్ సర్కారని, వచ్చే ప్రభుత్వంలో దివ్యాంగుల పెన్షన్ను ఆరు వేలకు పెంచుతామని ప్రకటించిన దమ్మున్న సీఎం కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం, 4వందల రూపాయలకే సిలిండర్ అందిస్తామని మేనిఫెస్టోలో పెట్టామన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో వంద సీట్ల గెలుపులో దివ్యాంగులదే కీలక పాత్ర అని, ఈవిఎంలలో కారు గుర్తును పోలిన ఇతర గుర్తుల విషయంలో జాగ్రత్త వహించాలని, కారు గుర్తును గుర్తించి ఓటు వేసి డాక్టర్ సంజయ్‌కుమార్ భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సంజయ్‌కుమార్ మాట్లాడుతూ రాజకీయాల్లోకి రాకముందే రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్, ఐఎంఏ వంటి సంస్థల ఆద్వర్యంలో సేవలందించానని, అందరూ సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని చెబుతారని, కాని నేను 30ఏండ్లు ప్రజలకు సేవ చేసిన తర్వాతనే రాజకీయాల్లోకి వచ్చానన్నారు.సేవా తోనే బిఆర్ఎస్ టికెట్ వచ్చిందని, రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే అవకాశాన్ని జగిత్యాల నియోజకవర్గ ప్రజలు అందించడం వరమన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అనునిత్యం నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక చర్యలు చేపట్టానన్నారు. కాంగ్రెస్ బీజేపీలు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఆడబిడ్డల పెండ్లికి లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ నాయకులు ఎవరూ చెప్పకున్నా ఇక్కడ మాత్రం జీవన్ రెడ్డి తులం బంగారం ఇస్తామంటూ ప్రచారం చేస్తున్నాడని, ఆయన జేబులో నుండి ఇస్తాడా. రాజకీయాల్లో పైసా సంపాదించలేదని చెబుతున్న జీవన్ రెడ్డి మాటలు చూస్తే అనుమానం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు లంకదాసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అజ్గర్ మహమ్మద్ ఖాన్, జిల్లా బిఆర్ఎస్ ముఖ్య సలహాదారు బండి సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి శ్రీధర్, గొడిసెల గంగాధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ దేశాయ్, నాయకులు సంజీవ రావు, హరి అశోక్ కుమార్, సతీష్ రాజ్,సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్లు, ముఖ్య నాయకులు, దివ్యాంగులు, పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో కవాతు నిర్వహించిన పోలీసులు



మెట్‌పల్లి, నవంబరు 01, (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జగిత్యాల అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావ్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కవాతును అడిషనల్ ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు కొత్త బస్టాండ్ నుండి బస్సు డిపో వరకు అలాగే పలు వీధులలో ర్యాలీగా వెళ్లారు. ఈ కవాతులో ఏఆర్ అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, మెట్ పల్లి డి.ఎస్.పి రవీందర్ రెడ్డి, బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండర్ సిహెచ్ సురేష్ కుమార్ సింగ్, సిఐ లక్ష్మీనారాయణ, బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండర్ ఎస్ హెచ్ దీపంక డేక, మెట్ పల్లి ఎస్ ఐ చిరంజీవి, ఇబ్రహీంపట్నం ఎస్ఐ ఉమాసాగర్, మల్లాపూర్ ఎస్ఐ నవీన్ కుమార్, కథలాపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్, మేడిపల్లి ఎస్ఐ శ్యామ్ రాజ్, 200 మంది బిఎస్ఎఫ్ సివిల్ ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.

## సి-విజిల్ ఆప్ ద్వారా ఫిర్యాదు చేయండి

- రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ

జ్యోతి నగర్, నవంబర్ 01, (మనం న్యూస్): రామగుండం అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ప్రవర్తన నియమాలు ఉల్లంఘనకు పాల్పడితే సి-విజిల్ ఆప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డబ్బు పంపిణీ, మద్యం పంపిణీ, అసత్యపు సమాచారం, ఏదైనా బెదిరింపులకు పాల్పడితే సి-విజిల్ ఆప్ ద్వారా ఫిర్యాదు చేస్తే, తక్షణమే సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకుంటారని రామగుండం అసెంబ్లీ ఎన్నికల అధికారి తెలిపారు.

# తెలంగాణలో అధికారం కోసం.. కాంగ్రెస్, బీజేపీలు చిచ్చు పెడుతున్నాయి

- ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బల్క సుమన్
- సంఘటనపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతిపత్రం



మంచిర్యాల, నవంబర్ 01, (మనం న్యూస్): దుబ్బాక బారాస అభ్యర్థి, ఎం.పి కొత్త ప్రభాకర్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ హత్యచేయాలని చూడటం దుర్మార్గమైన చర్య అని ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బల్క సుమన్, మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య , మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే అరవింద రెడ్డి లు పేర్కొనారు . బుధవారంనాడు మంచిర్యాల కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి జిల్లా కలెక్టర్ బధావత్ సంతోష్‌కి వినతిపత్రం అందజేశారు. కొత్త ప్రభాకర్ రెడ్డి ని హత్య చేసేందుకు కత్తితో దాడిచేయించిన కాంగ్రెస్ పార్టీ హింసా రాజకీయాలపై చర్లు తీసుకోవాలని కోరారు. అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే బల్క సుమన్ మాట్లాడతూ కొత్త ప్రభాకర్ రెడ్డి రెండు సార్లు ఎంపీగా, మూడవ సారి ఎమ్మెల్యేగా బరిలోకి దిగితే ఆయన మీద అత్యంత పాశవికంగా జరిగిన దాడి నీచమైనదని, దీని వెనక ఉండి ఆయనపై హత్యాయత్నానికి దుండగుడిని పురిగొల్పిన వారందరి వివరాలు సేకరించి వారి దాష్టికాన్ని చట్టం ముందు నిలబెట్టి దోషులందరినీ చట్టరీత్యా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఈ సంఘటన ము గమనిస్తే, కాంగ్రెస్ రక్త చరిత్ర రాష్ట్రంలో కల్లోల పరిస్థితులను సృష్టించే కుట్రగా కనిపిస్తోందన్నారు. తెలంగాణ దరి చేరనీయకుండా రాష్ట్రాన్ని కడుపులో పెట్టుకు ని కన్నా బిడ్డలా కాపాడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని, వారి పరిపాలనా సామర్థ్యాన్ని చూసి ఓర్వలేక తన కడుపు మంటను కత్తులతో చల్లార్చుకోవాలి కాంగ్రెస్ ఉబలాట పడుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర బారాసా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వివేక్ చేరికతో మారనున్న గెలుపోటములు

- కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం



మంచిర్యాల, నవంబర్ 1, (మనం న్యూస్): పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు, బిజెపి మేనిఫెస్టో చైర్మన్ గడ్డం వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీలో చేరికతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గెలుపోటములు మారనున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి కొండంత బలం చేకురిందని ఈ జిల్లా నాయకులు, కార్యకర్తలు బలంగా భావిస్తున్నారు. ఈ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో వివేక్ కు ఉన్న సంబంధాలు ,పాత పరిచయాలు ఈయన చేరికతో పూర్తిగా మారిపోక తప్పదని పరిశీలకులు భావిస్తున్నారు. అసలు వివేక్ బిజెపి లో ఉంటారా.? ఇతర పార్టీ లోకి మారుతారా..? ఒకవేళ బిజెపి నుంచే పోటీ చేస్తే ఎమ్మెల్యే గానా ? పార్లమెంట్ సభ్యుడి గానా.? అనే ప్రశ్నలు తలెత్తాయి. బుధవారం మరోసారి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడంతో వీటికి పుల్ స్టాప్ పడింది. ఇక రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి పార్టీ గ్రాఫ్ పడిపోవడం ,కాంగ్రెస్ పార్టీకి అనూహ్యంగా గెలుపు గ్రాప్ పెరుగుతుండటంతో వాస్తవంగా వివేక్ పై ఒత్తిడి పెరిగింది. సన్నిహితులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇటీవల కాలనుంచి ఆయనతో టచ్‌లో ఉంటున్నారు. పాత కాంగ్రెస్ కుటుంబం నుంచి అనగా ఈయన తండ్రి గడ్డం వెంకటస్వామి వారసులుగా వివేక్, అయన అన్న గడ్డం వినోద్ లు కాంగ్రెస్ పార్టీలోనే పదవులు పొందారు. ఇద్దరు అన్నదమ్ములు మా రుతున్న పరిస్థితుల కారణంగా ఇతర పార్టీలు మారారు. 2016 లో వివేక్ కాంగ్రెస్ నుంచి అప్పటే తెరాసలో చేరారు. పెద్దపల్లి ఎం.పి టికెట్ ఇయ్యకపోవడం, ఎవరు పట్టించ్కోకపోవడంతో బిజెపిలోకి మారారు. ఇప్పటి వరకు బిజెపి పార్టీ మేనిఫెస్టో చైర్మన్ గడ్డం వివేక్ వెంకట స్వామి కొనసాగారు. ఇక తన రాజకీయ భవిష్యత్తు , తన కుమారుడు వంశీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పార్టీ మారక తప్ప లేదని తెలుస్తోంది. పెద్దపల్లి మాజీ పార్లమెంట్ సభ్యుడు వివేక్ వెంకటస్వామి అనే పేరు కోల్ బెల్ట్ లో తెలియని వారెవరు లేరు. ఈయన ప్రత్యేక తెలంగాణా కోసం పార్లమెంట్ లో ఇతర ఎం.పి.ల కంటే పోరాడిన ధీరుడు. ఉద్యమంలో ఈయన పాత్ర కూడా ఎంతో గొప్పది. కాంగ్రెస్ పార్టీలో గొప్ప పేరున్న నాయకుడు. తెలంగాణా ఏర్పడిన తర్వాత జరిగిన కొన్ని పరిణామాల కారణంగా ప్రసుతం బిజెపి పార్టీలో కొనసాగుతున్నారు . తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎం.పి గా ఈయన పాత్ర మరువలేనిది. ఆంధ్ర ఎం.పి లతో పార్లమెంట్ లోపల బయటా ప్రత్యేక తెలంగాణ విషయంలో డీ అంటే డీ అన్నారు.తోటి తెలంగాణా ఎం.పి లతో కలిసి కొట్లాడారు. తెలంగా వచ్చింది. ఐతే కొన్ని అనివార్య కారణాల కారణంగా కాంగ్రెస్ వీడిన వివేక్ వెంకటస్వామి తెరాస లో చేరారు.ఒకప్పుడు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా దీని పరిధిలోని మంథని, రామగుండము, పెద్దపల్లి (పెద్దపల్లి జిల్లా),ధర్మపురి (జగిత్యాల జిల్లా ),మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి (మంచిర్యాల జిల్లా ) నియోజవర్గాల్లో నే కాకుండా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోనే ఒకప్పుడు తిరుగు లేని నాయకుడు. ఇక ఇపుడు కాంగ్రెస్ గూటికి తిరిగి చేరడం తో వివేక్ వెంకటస్వామికి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎం.పి గాఆయన, కుమారుడు వంశీకి చెన్నూర్ (ఎస్.టి) అబ్యార్థి గా అవకాశం ఇస్తున్నట్లు తెలుస్తోంది. వివేక్ వెంకటస్వామి కుటుంబం గురించి ఎంత చెప్పినా తక్కువే. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి వీర విధేయులు. అయన తండ్రి స్వర్గీయ కాకా అని అందరు ప్రేమతో పిలుచుకునే గడ్డం వెంకటస్వామి నాటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధికి చాలా సన్నిహితులు . కేంద్ర మంత్రిగా ఎన్నో పనులు చేసారు.

అలాగే వివేక్ వెంకటస్వామి అన్న గడ్డం వినోద్ కు కూడా చెన్నూర్ ఎం.ఎల్.ఏ.గా,మంత్రిగా కాంగ్రెస్ పార్టీనే అవకాశాలు ఇచ్చింది. ఇక మంచిర్యాల నియోజక వర్గంలోని మంచిర్యాల,బెల్లంపల్లి, చెన్నూర్‌లలో కాంగ్రెస్ జోష్ పెరిగి గెలుపు బాటలను పెంచుతారో లేదో చూడాలి మరి

# కరీంనగర్ బరిలో సామాజిక సేవకులు ఉరుమల్ల విశ్వం

- బిఎస్పీ నుంచి పోటీకి సై..
- బహుజనుల ఓట్లతో విజయం సాధిస్తానని ధీమా..

కరీంనగర్, నవంబర్ 1, (మనం న్యూస్): బహుజనుల పార్టీగా పేరొందిన బిఎస్పీ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ బరిలో నిలిచేందుకు సన్నాహాలు చేసుకుంటుంది. ఉద్దండులకు కేరాఫ్‌గా పార్టీ మారిన పోరాటాల గడ్డ కరీంనగర్ నుంచి ఇప్పటికే అధికార బిఆర్ఎస్, బీజేపిలు పోటీ పడేందుకు అస్త్రాలు సిద్ధం చేసుకుంటుండగా, కాంగ్రెస్ కూడా నేడో రేపో తన అభ్యర్థిని ప్రకటించేందుకు సిద్ధమవుతోంది. మొదటి నుంచి హేమాహేమీలు నువ్వా నేనా అన్నట్లు తలపడే ఈ సెగ్మెంట్ నుంచి బహుజన్ సమాజ్ పార్టీ కూడా పోటీ పడేందుకు ఉవ్విళ్ళూరుతుంది. బహుజనవాదం అధికంగా ఉండే ఈ సెగ్మెంట్ లో అభ్యర్థిని నిలిపి, తన మద్దతుదారులను కూడగట్టే ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగా ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న స్థానికుడు ఉరుమల్ల విశ్వంను అభ్యర్థిగా ప్రకటిస్తూ, ఇప్పటికే జాబితా విడుదల చేసింది. ఆది నుంచి స్వతంత్ర భావాలు గల ఉరమల్ల ఈ ప్రాంతంలోని బడుగు, బలహీన వర్గాలకు బరిలో జరిగే అన్యాయాలు, అక్రమాలపై ప్రశ్నిస్తూ, గత కొన్నేళ్ళుగా ప్రజల గొంతుకగా మారారు. రాష్ట్రంలో మాజీ ఐపిఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీన్ కుమార్ బిఎస్పి పగ్గాలు చేపట్టాక, విశ్వం ఆపార్టీలో చేరి జిల్లాలో పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు. సామాజిక సేవను పరామావధిగా భావిస్తూ మహాదేవ ఛారిటబుల్ ట్రస్ట్ స్థాపించి ఇప్పటికే వేలాది గా కరీంనగర్ జిల్లాలోని పేదల్లో వెలుగులు నింపుతున్న విశ్వం పట్ల మేధావులు, యువతీయువకులు, మహిళలు, అభ్యుదయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



కష్టకాలంలో కోవిడ్ మొదటి కరోనా రెండవలాక్ డౌన్ సమయంలో సుమారు 5 వేల మంది ప్రయివేట్ ఉద్యోగులు, కూలీలు, నిరుద్యోగులు, న్యాయవాదులు, కళాకారులు వేలాది పేద కుటుంబాలకు 14 రకాల నిత్యావసర వస్తువులను మహాదేవ ట్రస్ట్ తరపున విశ్వం పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న వారికి అన్నదానం రకదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విశ్వం చేస్తున్న సమాజ సేవకు ఢిల్లీలో సామాజిక సేవ పురస్కారం కూడా లభించింది. పలు సేవ కార్యక్రమాల ద్వారా విశ్వం తన మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని నమ్మే విశ్వం విశ్వకర్మ. సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. కరీంనగర్ అసెంబ్లీలో విశ్వకర్మ సామాజిక వర్గం ఓట్లు 30 వేల పై చిలుకు ఉండడం తన సామాజిక వర్గంతో పాటు ఇతర కులాలతో మంచి పరిచయాలు ఉండడం విశ్వం కు కలిసివచ్చే అంశం. నిరంతరం ప్రజల్లో ఉండడం విశ్వంకు కలిసివచ్చే అంశం.. డాక్టర్ ప్రవీణ్ కుమార్ అధ్వర్యంలో కరీంనగర్ వేదిక నుండి విశ్వకర్మ సమ్మేళనం, సమ్మేళనం, క్రైస్తవ సమ్మేళనం, ముస్లిం సమ్మేళనం, బహుజన సమ్మేళనం బహుజన ధూమ్ ధామ్‌లు నిర్వహించి బడుగు బలహీన బహుజన వర్గాల ప్రజలను చైతన్యం చేసే అనేక కార్యక్రమాలు విశ్వం నిర్వహించారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పుట్ట మధు



మంథని, నవంబర్ 01, మనం న్యూస్ : మంథని నియోజకవర్గానికి చెందని ఆయా మండలాల్లోని కాంగ్రెస్,బిజెపి శ్రేణులు ఆ పార్టీలను వీడి బిఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. ఇటీవల మంథని, ముత్తారం, మల్హార్, కాటారం, మహదేవపూర్,మహాముత్తారం మండలాలకు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామానికి చెందిన 50 మంది మహిళలు,గ్రామపెద్దలు మంథని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జెడ్పీ పుట్ట మధుకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పుట్ట మధు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం,సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలుతో పాటు నియోజకవర్గంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆయనకు అండగా నిలువాలని బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి,పేద ప్రజలకు అండగా నిలుస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌కు అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో మంథని గడ్డపై గులాబీజెండా ఎగురడం, మధన్నగెలుపు ఖాయమని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డ నగదు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 1, (మనం న్యూస్): ఇబ్రహీంపట్నం మండలం గండి హనుమాన్ వద్ద గల అంతర్ జిల్లా పోలీసు తనిఖీ కేంద్రం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా 2లక్షల95వేల రూపాయల నగదు పట్టుబడినట్లు ఎస్సై ఉమా సాగర్ తెలిపారు. కమ్మర్ పల్లి నుండి మెట్ పల్లి వెళ్తున్న ఒక మోటార్ సైకిల్ లో లక్షా 50 వేలు, మహారాష్ట్ర అమరావతి నుండి కరీంనగర్ వెళ్తున్న ఒక కారులో లక్షా 45వేలు మొత్తం 2 లక్షల 95వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాటికి సంబంధించి ఎలాంటి ధృవపత్రాలు చూపకపోవడంతో సీజ్ చేసి సంబంధిత జిల్లా అధికారులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.



## ఎన్నికలు సజావుగా జరుపుకోవాలి



నస్పూర్, నవంబర్ 1, (మనం న్యూస్): ఎన్నికలు సజావుగా జరుపుకోవాలని శ్రీరాంపూర్ సిఐ రమేష్ బాబు, ఎస్సై రాజేష్‌లు తెలిపారు. బుధవారం నస్పూర్ మున్సిపాలిటి పరిధిలోని శ్రీరాంపూర్, హిమ్మత్ నగర్ కాలనీ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పార్టీల నాయకులు విభేదాలు తలెత్తకుండా ప్రచారం చేసుకోవాలని, ఎలాంటి అల్లర్లు జరిగిన కేసులు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సూచించారు. ఎన్నికల నియమావళి ఉల్లంగిచిన వారిపై ఫిర్యాదు చేయాలన్నారు. ఎన్నికలకు సంబందించిన ర్యాలీలు, సభలు, వెహికల్ పర్మిషన్ లు, మైక్ పర్మిషన్ లకు సువిధ ఆప్ ద్వారా ఆన్లైన్ లో పర్మిషన్ తీసుకోవాలని, 50వేల రూపాయల కన్నా ఎక్కువ మొత్తంతో ప్రయాణం చేస్తే తగిన ఆధారాలతో కూడిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరగడానికి పోలీస్‌లకు సహకరించాలని కోరారు.

## డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యం



నస్పూర్, నవంబర్ 1, (మనం న్యూస్): డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా బిజెపి అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ తెలిపారు. బుధవారం నస్పూర్ మున్సిపాలిటి పరిధిలోని అరుణక్కనగర్‌లో ఇంటింటికి వెళ్ళి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తులను ఆదుకున్న ఘనత నరేంద్రమోడీ ప్రభుత్వం దని, శ్రీరాంపూర్ ప్రజలకు జాతీయ రహదారినీ ఇచ్చి రవాణా కష్టాలు తీర్చిన ఘనత కేంద్ర ప్రభుత్వం దన్నారు. సబండ వర్గాలు అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తేనే సాధ్యమన్నారున ఒక్క అవకాశం ఇస్తే అరుణక్క నగర్ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత నాది అన్నారు. ఈ కార్యక్రమంలో అంబాలా సాగర్, రమేష్, ఈర్ల సాధనందం, మిట్టపల్లి మొగిలి, రానవేణి శ్రీను, కుర్రే చక్రి, బద్రి శ్రీకాంత్, బుసరపు తిరుపతి, కరెంగుల శ్రీను, తడూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదకు న్యాయం

- కాంగ్రెస్ అభ్యర్థి రాజ్ ఠాకూర్



గోదావరిఖని, నవంబర్ 1, (మనం న్యూస్): రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరుగుతుందని రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. బుధవారం రామగుండం 46వ డివిజన్ లో కార్పొరేటర్ పాతపెల్లి లక్ష్మి ఎల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం ప్రాంతాన్ని శాసన సభ్యుడు ఓపెన్ కాస్ట్ మైన్ తీసుకవచ్చి బొందల గడ్డగా చేసారన్నారు. రామగుండం కార్పొరేషన్ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే ఒక్క రూపాయి కూడా తీసుకరాలేదు అని ఆరోపించారు. నా చివరి శ్వాస వరకు రామగుండం ప్రాంత ప్రజలకు సేవ చేస్తానని అన్నారు.దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాడని, దళిత ద్రోహి కెసిఆర్ అని విమర్శించారు.ఉద్యోగ నోటిఫికేషన్లు లేక మన బిడ్డలు ప్రాణాలు తీసుకుంటున్నరాని అన్నారు.ఓపెన్ కాస్ట్ ఏర్పాటు వలన ప్రజలు రోగాల పాలవుతున్నారని, రామగుండంలో మెడికల్ ఎమర్జెన్సి పెట్టాల్సి ఉందని పేర్కొన్నారు. నేను ఎమ్మెల్యే అయిన తరువాత మీ డివిజన్ లో ఉన్న సమస్యలను పరిష్కరించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, భారీ సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

బెల్లంపల్లి, నవంబర్ 1, (మనం న్యూస్): గంజాయి సేవిస్తున్న యువకున్ని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 150 గ్రాముల గంజాయిని వన్ టౌన్ పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసు కథనం మేరకు కన్నాలబస్తి ఏరియాలో గుమాస ప్రశాంత్ అనే యువకుడు, గంజాయి సేవిస్తూ కనిపించగా, అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆ యువకుని వద్ద సోదా చేయగా 150 గ్రాముల గంజాయి లభ్యమైంది. అతనిని విచారించగా అతను గత కొంత కాలంగా బల్లార్ష నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి బెల్లంపల్లి లోని యువకులకు ఎక్కువ రేటుకు విక్రయించడమే గాక తాను కూడా గంజాయి సేవిస్తున్నట్లు వెల్లడించాడు. పంచనామా నిర్వహించిన అనంతరం పై వ్యక్తిని బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

## ఆది శ్రీనివాస్ ప్రచార వాహనంపై దాడి



వేములవాడ, నవంబర్ 1, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ ప్రచార రథంపై బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. పట్టణంలోని నంది కమాన్ ప్రధాన రహదారిలో కారులో వచ్చిన 4 గురు వ్యక్తులు ప్రచార రథాన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారని స్థానికులు తెలిపారు.సంఘటన స్థలానికి వేములవాడ డి.ఎస్.పి నాగేంద్ర చారి, ఎస్సై ప్రశాంత్, పోలీస్ సిబ్బంది చేరుకొని ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను సేకరించారు.ఘటన విషయం తెలుసుకున్న వేములవాడ అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అక్కడికి చేరుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు.దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ ప్రచారాన్ని, ఆయన గెలుపును ఓర్వలేకే ఇలాంటి చిల్లర చేష్టలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.ఎన్నికల కోడ్ నిబంధనలను అనుసరించి పోలీసులు కేసు నమోదు చేసి ఘటనకు సంబంధించిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


## బిజెపి పార్టీలోకి చేరిక

- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సునీల్‌రెడ్డి



మంథని, నవంబర్ 01, మనం న్యూస్ : మంథని మండలంలోని దుబ్బపల్లి,ఎరుకల గూడెం గ్రామాలకు చెందిన 50 మంది ఇతర పార్టీల నాయకులు,మహిళలు,బుధవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి సమీక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి సునీల్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కామోహన్‌రావు,మండల అధ్యక్షులు విరబోయిన రాజేందర్,మండల ప్రధాన కార్యదర్శి ఆరె ఓదెలు, ఎస్ సీ మోర్చా మండల అధ్యక్షులు బూడిద రాజు, మైనారిటీ మోర్చా మండల అధ్యక్షులు చంద్ పాషా, సీనియర్ నాయకులు గుమ్మడి శ్రీనివాస్,కేశం రమేష్,కంచు మల్లేష్, కోరబోయిన మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్



సుల్తానాబాద్, నవంబర్ 01, మనం న్యూస్ : సుల్తానాబాద్ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ మాట్లాడుతూ జిల్లాలో 31 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని,దళారులు,ఇతరులకు తక్కువ ధరకు తమ పంటను అమ్ముకోకకుండ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకుని కనీస మద్దతు ధర పొందాలని, కనీస మద్దతు ధర గ్రేడ్ ఏ రకానికి 2203 కామన్ రకం ధాన్యానికి 2,183 రూపాయలు ఒక క్వింటాలుకి నిర్ణయించబడిందని తెలిపారు. ఈకార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి,జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్‌రెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల,కోపరేటివ్‌శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్, సుల్తానాబాద్ మార్కెట్ కార్యదర్శి హమీద్ ఆలీ, మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు, హమాలీలు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- కడియం స్థానికేతరుడు
- అధికారం కోసమే ఆ పార్టీలో చేరాడు
- తెరాస జెండా పట్టిన కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేశాడు
- కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపూరం ఇందిర





ధర్మసాగర్, నవంబర్ 1, (మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. మంగళవారం ధర్మసాగర్ మండలలోని తాటికాయల, రాయగూడెం, కాష గూడెం, క్యాతంపల్లి, జానకిపురం గ్రామంల్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గుర్రపు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి సింగపూరం ఇందిరా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు అనేక ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. స్థానికేతరుడైన కడియం శ్రీహరి గతంలో తెరాస జెండా పట్టిన కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురి చేశాడని, ఆ పార్టీ కార్యకర్తలు ఇప్పటికి మర్చిపోలేదని ఆమె అన్నారు. అధికార దాహంతోనే స్థానికేతరుడైన కడియం శ్రీహరి మళ్లీ ఆ పార్టీలోనే చేరాడని ఆమె ఎద్దేవా చేశారు. పది సంవత్సరాలుగా పదవులను అనుభవిస్తున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య గ్రామాల్లో అభివద్ధి చేసింది శూన్యమని ఆమె అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆమె అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కట్టించిన ఇందిరమ్మ ఇండ్లు కనబడుతున్నాయే తప్ప, ఒక్క గ్రామంలో కూడా ఒక్కడబుల్ బెడ్ ఇల్లుకట్టేయలేదని ఆమె అన్నారు. గ్రామాల్లో అభివద్ధి లేదుగానీ , గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు మాత్రం విచ్చలవిడిగా ఉన్నాయని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ప్రజా సంక్షేమం కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలైన మహాలక్ష్మి, రైతు భరోసా, గహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత పథకాలను గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి అమరేందర్ రెడ్డి, రావుల భూపాల్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డు లేనిన్, మండల ఎస్సీ సెల్ నాయకులు బిక్షపతి, మండల మహిళా అధ్యక్షురాలు మొట్టె యామిని, మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ పాషా, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి, అంకం రాజకుమారి, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు సారయ్య, పరుశరాం, జమాల్, జాలిగపు దుర్గయ్య, ముఖ్య నాయకులు, అనుబంద సంఘాల అధ్యక్షులు, యువజన కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విజయం మనదే

- భారీ మెజారిటీ లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలి



హనుమకొండ నక్కలగుట్ట, నవంబర్ 1, మనం న్యూస్ : ఈ ఎన్నికల్లో పరకాలలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని భారీ మెజారిటీనే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పరకాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, తాజా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం నియోజకవర్గంలోని సొసైటీ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబందు సమితి మండల, గ్రామ కన్వీనర్లతో హనుమకొండలోని వారి నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పదేళ్లలో జరిగిన అభివద్ధి పనులు, సంక్షేమ పథకాలను గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఇప్పటికే బిఆర్ఎస్ మ్యానిఫెస్టో చూసి ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్ అయిందని అన్నారు. అందరి సంక్షేమమే కేసీఆర్ లక్ష్యమని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మి ప్రజలు ఆగం కావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రైతుభందు కన్వీనర్లు, సొసైటీ చైర్మన్లు, కమిటీ సభ్యులు, మండల కో ఆప్షన్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా అధ్యక్షురాలు ధనసరి అనసూయ సీతక్క సమక్షంలో

- కాంగ్రెస్ పార్టీలో చేరిన ఇంచర్ల మాజీ ఎంపీటీసీ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు



ములుగు, నవంబర్ 1, మనం న్యూస్ : బిఆర్ఎస్ కార్మిక విభాగం (బిఆర్టియు) ములుగు జిల్లా అధ్యక్షుడు శానబోయిన అశోక్ ముదిరాజ్ ను సీతక్క కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, టీపీసీసీ సభ్యులు మల్లాడి రాంరెడ్డి, కాంగ్రెస్ ములుగు నియోజకవర్గం చేరికల కమిటీ చైర్మన్ గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, ములుగు జిల్లా అధికార ప్రతినిధి ముస్సిపెల్లి కుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భగవాన్ రెడ్డి, ములుగు పిఏసిఎస్ చైర్మన్ బోక్క సత్తిరెడ్డి, ములుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు యండి. చాంద్ పాషా, ములుగు మండల ఎస్సి సెల్ అధ్యక్షులు మట్టెవాడ తిరుపతి, జిల్లా నాయకులు పల్లె జయపాల్ రెడ్డి, కొండం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీ పథకాలే కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్ష

- కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు నీలం యువరాజ్



రఘునాథపల్లి, నవంబర్ 1, మనం న్యూస్ : కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై యూత్ నాయకులు పార్టీలోకి భారీగా చేరారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు నీలం యువరాజ్ ఆధ్వర్యంలో నిడిగొండ గ్రామానికి చెందిన యువకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ లోకి చేరారు. సుమారు 50 మందికి యువరాజ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు నీలం యువరాజ్ మాట్లాడుతూ దళిత ముఖ్యమంత్రి అని చెప్పి యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కేసీఆర్ కుటుంబానికి ఈ ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. 1200 మంది విద్యార్థుల ఆత్మబలిదానం వల్ల వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం గద్దెనెక్కి రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని, ఇంటికొక ఉద్యోగం, కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని, అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని నమ్మించి మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు పేదలకు చేరాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిరా గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పనిచేయాలని ఆయన సూచించారు. పార్టీని ఆశీర్వదించడానికి కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేసిన వారికి అందరికీ నా తరపున కతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిరు దినేష్, కర్రె వరుణ్, సింగారపు అభినవ్, చింతా మహేందర్, తిప్పారపు సాయికిరణ్, గొల్లూరి సంపత్, నాల్కపల్లి గణేష్, ఊరటి ఉదయ్, భామడ్లపల్లి మనోజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదపుటంచున మరో బ్యారేజ్

- అన్నారం సరస్వతి బ్యారేజ్ కి బుంగ
- ఉబికివస్తున్న నీరు
- నాటు పడవలో వెళ్లి పూడ్చే ప్రయత్నం
- లక్ష్మీ బ్యారేజ్ ఘటన మరువకముందు మరో బ్యారేజ్‌కి బుంగ



జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 1, మనం ప్రతినిధి : కాళేశ్వరం బ్యారేజ్‌లలో డ్యామేజ్‌ల వరద పారుతుంది. నాణ్యతా లోపమా, అధికారుల పర్యవేక్షణ లోపమా తెలియదు కానీ సాగునీటి కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ప్రాజెక్టులు ఐదేళ్ల లోపే ప్రమాదపుటంచుకు చేరుతున్నాయి. సుమారు పదిరోజుల క్రితం మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ లో పిల్లర్లలో పగుళ్లు ఏర్పడి కుంగిపోయింది. ఈ ఘటన మరువకముందే అన్నారం సరస్వతి బ్యారేజ్‌లో బుంగపడడం విమర్శకులకు తావిచ్చినట్టయింది. తెలంగాణ సర్కారు నిర్మించిన ప్రాజెక్టులు ఎన్నికల వేళ డ్యామేజ్ అవుతుండడం బీఆర్ఎస్ కు కష్టకాలంగా మారింది. తెలంగాణలో సాగునీటి వసతి కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో లక్ష్మీ బ్యారేజ్, సరస్వతి బ్యారేజీలు సాంకేతిక లోపాలతో నేడు అభాసు పాలవుతున్నాయి. వందలాది కోట్లు కుమ్మరించి నిర్మించిన ప్రాజెక్టులకు వరుసగా జరుగుతున్న ఘటనలు తలెత్తుకోకుండా చేస్తున్నాయి. ఈ బ్యారేజీల ఘటనలు ప్రతిపక్షాలకు విమర్శనాస్త్రాలుగా మిగలడం శోచనీయం.

### సరస్వతి బ్యారేజ్‌కి భారీగా పడిన బుంగ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలం అన్నారం వద్ద గోదావరి నదిపై నిర్మించిన సరస్వతీ బ్యారేజీలో 38 నుంచి 40 వ పిల్లర్ల మధ్య ప్రాజెక్టుకు బుంగ పడింది. వరద నీరు విడుదల జరిగే ప్రదేశంలో అడుగు నుండి నీరు పైకి ఉబికి వస్తుంది. ఈ విషయం తెలిసిన వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. బయటికి తెలియకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూనే, మరోవైపు నాటు పడవలో ఇసుక బస్తాలు, బండరాళ్లు వేసి సిబ్బందితో బుంగ ప్రదేశానికి వెళ్లి, పూడ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇక్కడ ఏర్పడిన ఈ బుంగతో ప్రమాదం ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. ఇంజనీరింగ్ అధికారులు మాత్రం ఈ బుంగతో ప్రమాదమేమీ లేదని, నూతన సాంకేతికతతో ఇసుక పైన నిర్మించిన కట్టడం మూలంగా ఇలాంటి పరిస్థితులు వస్తాయని మెయింటెనెన్స్‌లో భాగంగా ఇసుక బస్తాలు వేసి చర్యలు చేపట్టినట్లు, 2019 లో కూడా ఇలాంటి రక్షణ చర్యలు చేపట్టినట్లు అధికారవర్గాలు తెలియజేస్తున్నాయి. ఈ పిల్లర్ల మధ్య ఏర్పడిన బుంగ ద్వారా వస్తున్న నీరు తేటగా ఉందని దీని ద్వారా ఇసుక బయటకు వచ్చినప్పుడు మాత్రమే ప్రమాదం ఉంటుందని, నీరు బయటకు ఫౌంటేన్‌లా వచ్చినప్పుడు మాత్రమే ఇబ్బందులు ఉంటాయని అధికారులు వాపోతున్నారు. చిన్న చిన్న సమస్యలను రిపేర్ చేస్తుంటామని ఎలాంటి ఇబ్బందులు లేవని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు.

### తాత్కాలిక చర్యలతో కుదుట పడేనా..?

సరస్వతి బ్యారేజ్‌లో తాత్కాలికంగా అధికారులు చేపట్టిన చర్యలతో కుదుట పడేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బ్యారేజ్ లోని 42వ పిల్లర్ 4 వ బ్లాక్ వద్ద పడిన బుంగతో పెద్ద ఎత్తున వాటర్ లీక్ అవుతోంది. సరస్వతి బ్యారేజ్ సామర్థ్యం 10.87 టీఎంసీలు కాగా, ఎత్తు 105.250 మీటర్లు వుంది. ప్రాజెక్టులో మొత్తం 66 గేట్లు వుండగా అన్ని మూసి ఉన్నాయి. 2360 క్యూసెక్కుల నీరు ఇనోఫ్లో కొనసాగుతుంది. ప్రోజెక్ట్ లో 5.743 టీఎంసీల నీరు నిల్వ వుంది. తాజాగా సరస్వతి బ్యారేజ్ కి గండిపడటంతో గేట్లు మూసి ఉండగానే అవతలివైపుకు బుంగ ద్వారా నీరు ఎగిసిపడుతోంది. దీంతో ఏ క్షణాన డ్యామ్ ప్రమాదానికి గురవుతుందోనని లోతట్టు ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ, మహారాష్ట్ర పరివాహక ప్రాంతాల్లో సుమారు 40 కి పైగా గ్రామాల ప్రజలు ఎప్పుడు ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటున్నారు. అప్రమత్తమైన అధికారులు ఇసుక బస్తాల ద్వారా పూడ్చే ప్రయత్నం చేస్తున్నా సాధ్యం కాకవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# రాజకీయ పార్టీల నాయకులను నిలదీయండి

- ఆదివాసీ సమాజానికి జిఎస్‌పి పిలుపు




వెంకటాపురం నూగురు, నవంబర్ 1, మనం న్యూస్ : ప్రస్తుతం ఎన్నికల జాతర ప్రారంభం అయినందున అమాయక ఆదివాసీ బిడ్డల ఓట్ల కోసం రంగురంగుల జెండాలతో రాజకీయ నాయకులు ఆదివాసీ గూడేల బాట పడతారని, ఆదివాసీ హక్కులను కాలరాస్తూ ఓట్ల కోసం వచ్చే నాయకులను నీలాదీయాలని గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యానారాయణ పిలుపునిచ్చారు. బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలోని కొమరం భీమ్ విగ్రహం దగ్గర జిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనం సాయి దొర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాల కాలంలో ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఆదివాసీలకు తీవ్రమైన నష్టం జరిగిందని తెలిపారు. విద్య, ఉద్యోగ, వైద్య, ఉపాధి, వ్యవసాయ రంగాలలో తీవ్ర నష్టం వాటిల్లిందని, రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి సమస్యల పట్ల, వాటి పరిష్కారానికి ఎక్కడా ప్రయత్నించలేదని విమర్శించారు. ఈ విషయంలో రాష్ట్ర సర్కార్ ఘోరంగా విఫలం చెందిందని ఆరోపించారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో పనికిరాని హామీలతో గూడేలలోకి వస్తున్న ప్రధాన పార్టీల నాయకులను ఆదివాసి సమాజం నిలదీయాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాన రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో ఆదివాసుల డిమాండ్లను ఎక్కడ చేర్చలేదని అలాంటప్పుడు ఆదివాసుల ఓట్ల కోసం ఏ ముఖం పెట్టుకొని వస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో మాత్రమే ఆయా పార్టీల నాయకులు వస్తున్నారు తప్ప వేరే సమయంలో ఆదివాసుల సమస్యలపై, హక్కులపై వచ్చి అడిగిన దాఖలాలు ఎక్కడ కనిపించడంలేదన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో మారుమూల ఆదివాసి ప్రాంతాలకు మౌలిక సమస్యలు, నీటి సౌకర్యం, రోడ్లు, విద్యా, వైద్యం పూర్తి స్థాయిలో అందడంలేదని, రోగం వస్తే ఆదివాసీలు ఇంకా జడ్డీ లతో రోగులను మోసుకొచ్చే పరిస్థితి ఉండటం సిగ్గుచేటన్నారు. ఎన్నికలు వస్తూ పోతూ ఉంటాయి కానీ ఆదివాసీల సమస్యలు ఎప్పటికీ అలాగే ఉండిపోతున్నాయనీ ఆవేదన వ్యక్తంచేశారు. ఆదివాసీలకు ప్రధాన వనరు భూమి అని, ఆ భూమిని, అడవిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తూ వస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఉన్న భారత రాజ్యాంగ చట్టాలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా ఆదివాసీలను ఓటు బ్యాంకు గానే వినియోగించుకుంటూ, గద్దనెక్కిన తర్వాత ఆదివాసీలకు వ్యతిరేకంగా చట్టాలను సవరణకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. పోడు భూములకు అరకొర పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని మండి పడ్డారు. ఈసమావేశంలో కనితి కష్ణ, చింతామోహన్, జిల్లా అధ్యక్షులు రేగ గణేష్, మట్టి రమేష్, పూనెం మునేష్ తదితులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నర్మెట్ట, నవంబర్ 1, మనం న్యూస్ : మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార లిమిటెడ్ ఆధ్వర్యంలో కన్నీన గూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎండి ముజీవీల్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, సీఈఓ వెంకటయ్య, ఏఈఓ జగదీ ష్, సిబ్బంది మల్లయ్య, శివకుమార్, కేశవరెడ్డి, గణేష్, సురేష్, గ్రామ రైతులు, అమాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి చెందిన 40 ముస్లిం మైనారిటీ కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక

- అభివద్ధి సాధకునికే పట్టం కడతామంటున్న పట్టణ ముస్లిం మైనారిటీ ప్రజలు




నర్సంపేట టౌన్, నవంబర్ 1, మనం న్యూస్ : బిఆర్ఎస్ తోనే మార్పు సాధ్యమని విశ్వసిస్తూ, విజన్ ఉన్న నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి కారు గుర్తుకే ఓటేస్తామంటూ బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో కాంగ్రెస్ పార్టీకి చెందిన 40 ముస్లిం మైనారిటీ కుటుంబాలు చేరారు. చేరిన వారిలో షేక్ రషీద్, షేక్ రియాజ్, మహబూబ్, షేక్ బుడెన్, షేక్ సర్వర్, షేక్ జావీద్, మహమ్మద్ రషీద్, మహమ్మద్ ఇమ్రాన్, షహిద్ ఆఫ్రిద్, షేక్ షరీఫ్, మహమ్మద్ అజిత్, సయ్యద్ యాకూబ్, మహమ్మద్ తాజ్, ప్రభాస్ జి, గణేష్ జి, మహమ్మద్ అహ్మద్, షేక్ జమీల్, మహమ్మద్ సమీర్, మహమ్మద్ ఖాజా, షేక్ మసూద్, మహమ్మద్ అక్బర్, మహమ్మద్ యాకూబ్, మహమ్మద్ వజాహిద్, మహమ్మద్ అఫ్రోజ్ పాషా, మహమ్మద్ ఇమ్రాన్, సయ్యద్ సోను, మహమ్మద్ ఖాజా నజాముద్దీన్, షేక్ మున్వర్, శ్రావణ్ జి, మహమ్మద్ షహీద్, మహమ్మద్ యాకూబ్, శివ, రాము, మహమ్మద్ బాబా, మహమ్మద్ ఫజల్ ఉన్నారు. వీరినీ పట్టణ పార్టీ అధ్యక్షులు క్లస్టర్ బాధ్యులు, స్థానిక వార్డు నాయకులు పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ముదిరాజుల సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కారం చేస్తుంది

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర



స్టేషన్ఘన్పూర్, నవంబరు 1, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని ముదిరాజు ల సమస్యలు పట్టించుకుంటుందని అనేక గ్రామాలలో ముదిరాజుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని కానీ వారి ఓట్లను దండుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. స్టేషన్ఘన్పూర్ మండల కేంద్రంలోని పలు ముదిరాజు కు టుంబాలను ఆమె కలిశారు. కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆ హ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్ మండల కేంద్రంలో అనేక ముదిరాజుల కుటుంబాలు ఉన్నాయని వా రిని పట్టించుకున్న పాపాన పోలేదని ఘనపూర్ పెద్ద చెరువులు మరింత అభివద్ధి చేసి మీ కుటుంబాలు బాగుపడే విధంగా నా వంతు స హాయం ఉంటుందని ఆమె అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మీ రు తప్పకుండా నన్ను ఆదరించాలని ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని ఆమె అందరినీ కోరారు.10 సంవత్సరాలు అధి కారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి ముదిరాజులకు చేసిన అభివద్ధి చాలా తక్కువ అని వారికి కేటాయించిన నిధులను వారికి కేటాయిం చకుండా చెరువులలో చాపలను సరియైనవి అందించకుండా కొంత మంది నాయకులు ఇబ్బందులకు గురి చేశారని ఆమె అన్నారు. ఎన్ని కలప్పుడు మాత్రం కొంతమంది నాయకులు కాంగ్రెస్ పక్షాన ఉండి పార్టీ గెలుపు కోసం కషి చేస్తున్నారు. వారికి తప్పకుండా గుర్తింపు ఇస్తామని నియోజకవర్గంలో వారికి తగ్గట్టు పదవులు కూడా అందిస్తామని వారు అన్నారు. ఇందిర తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

- కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించిన కలెక్టర్
- స్ట్రాంగ్‌రూమ్, చెక్‌పోస్టుల తనిఖీ

మధిర, నవంబర్ 01, (మనం న్యూస్): ఎన్నికల్లో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కలెక్టర్ మధిర పట్టణంలోని ఆర్వీబిపై పాఠశాల, కళాశాలల విద్యార్థులచే ఓటరు అవగాహన పై చేపట్టిన వాల్ పెయింటింగ్స్ ను పరిశీలించారు. కలెక్టర్ స్వయంగా బ్రష్ పెట్టి పెయింటింగ్ చేశారు. ఆర్వోబి రెండువైపులా ఓటరు అవగాహన పెయింటింగ్స్ చేపట్టాలన్నారు. విద్యార్థులను ఓటు హక్కు ఉన్నది, లేనిది అడిగి,ఓటు ఉన్నవారు తప్పనిసరిగా నవంబర్ 30న తమ ఓటు వేయాలని అన్నారు. ఓటు ప్రాముఖ్యత పై విద్యార్థులను చైతన్య పరచి, ప్రతి విద్యార్థి తమ కుటుంబం, స్నేహితులు, చుట్టు ప్రక్కల వాళ్లందరికీ అవగాహన కల్పించి, డబ్బు, మద్యం, ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా, స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఓటు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతిచోటా ఓటుపై చర్చ జరగాలని ఆయన తెలిపారు. ఓటుహక్కు విషయంలో దేశంలోని ప్రతి ఒక్కరూ సమానమని, ప్రతి ఒక్కరికి ఒకే ఓటు ఉంటుందని, అందరికి రాజ్యాంగం ప్రకారం సమాన స్వేచ్ఛ, హక్కులు ఉంటాయని అన్నారు. సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని, ఎన్నికల్లో డబ్బు, మద్యం పంపిణీ, అక్రమాలు దృష్టికి వస్తే సి విజిల్ యాప్ ద్వారా అధికారుల దృష్టికి తేవాలని ఆయన అన్నారు. నైతికతతో ఓటు వేసే సామాజిక బాధ్యతను మరవకూడదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, మధిర ఎంపిడిఓ సిలార్ సాహెబ్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మునిసిపల్ కమీషనర్ రమాదేవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





### ఎన్నికల విధుల పట్ల అవగాహన పెంచుకోవాలి




శిక్షణను సద్వినియోగం చేసుకొని, ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ మధిర లోని తేళ్ల వసంతయ్య మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధిర నియోజకవర్గ పోలింగ్ అధికారులకు, వైరాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైరా నియోజకవర్గ పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. శిక్షణకు హాజరయిన పోలింగ్ అధికారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మధిరకు సంబంధించి 110 మంది పోలింగ్ అధికారులకుగాను 107 మంది, వైరా కు సంబంధించి 159 మంది పోలింగ్ అధికారులకు గాను 158 మంది బుధవారం నాటి శిక్షణకు హాజరయినట్లు అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేందుకు పోలింగ్ అధికారులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇవిఎం ల హ్యాండ్స్ శిక్షణ ను పరిశీలించి, వారికి అవగాహన కల్పించారు. శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, విధులు అప్రమత్తంగా చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా రిటర్నింగ్ అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, మధిర నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, మధిర తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ సీలార్ సాహెబ్, మునిసిపల్ కమీషనర్ రమాదేవి, వైరా తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఇఓ వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఈవిఎం స్ట్రాంగ్ రూమ్ వద్ద బందోబస్తు

ఇవిఎం స్ట్రాంగ్ రూం వద్ద 24 గంటల పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్, మధిర పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన మధిర నియోజకవర్గ ఇవిఎం స్ట్రాంగ్ రూంను సందర్శించి, భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ సిసి కెమెరాల ఏర్పాటును పరిశీలించారు. ఏర్పాటు చేసిన ప్రతి సిసి కెమెరా పనిచేయునట్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 24 గంటల పోలీస్ పహారా ఉండాలన్నారు. తహసీల్దార్ ప్రతిరోజూ స్ట్రాంగ్ రూమ్ సందర్శించి, భద్రతా ఏర్పాట్లు పరిశీలించాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఇవిఎం కమీషనింగ్ గదిని పరిశీలించి సూచనలు చేశారు. కళాశాల ఆవరణలో గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేయాలన్నారు. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, మధిర నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ సిలార్ సాహెబ్, మునిసిపల్ కమీషనర్ రమాదేవి, సిఐ వసంత్ కుమార్, అధికారులు తదితరులు వున్నారు.

### చెక్‌పోస్ట్ వద్ద పటిష్ట నిఘా చర్యలు

చెక్‌పోస్ట్ వద్ద పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తనిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. కలెక్టర్,బుధవారం మధిరలో ఏర్పాటు చేసిన స్టాటిటిక్ సర్వేలెన్స్ టీమ్ చెక్‌పోస్టును ఆకస్మిక తనిఖీ చేశారు. ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. నగదు, మద్యం రవాణా నియంత్రించాలన్నారు. సిసి కెమెరాల ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్‌లో ఏ రకమైన వాహనాన్ని తనిఖీ చేస్తున్నది నమోదు చేయాలన్నారు. ప్రతి చెక్ పోస్ట్‌లో వీడియోగ్రఫీకి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఎస్ఎస్టీ చెక్ పోస్ట్ ఎదురుగా, పోలీస్ చెక్ పోస్ట్ ఉండడం చూసి, రెండూ ఒకేచోట ఏర్పాటు చేయాలన్నారు. అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, మధిర రిటర్నింగ్ అధికారి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, మధిర తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ సిలార్ సాహెబ్, మునిసిపల్ కమీషనర్ రమాదేవి, సిఐ వసంత్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.

## అమరవీరుల ఆశయాల బాటలో నడుద్దాం

- ప్రజాపంథా పాలేరు డివిజన్ నాయకుడు తిమ్మిడి హనుమంతరావు



తిరుమలాయపాలెం, నవంబర్ 01, (మనం న్యూస్): కమ్యూనిస్టు ఉద్యమంలో ఎందరో తమ ప్రాణాలర్పించారని తెలుగు మాగాణం మీద సాగిన వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటంలో 4 వేల మంది కమ్యూనిస్టు యోధులు వీర మరణం పొందారని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా పాలేరు డివిజన్ నాయకుడు తిమ్మిడి హనుమంతరావు పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా పోరాటాల మీద, హక్కులపై అణచివేత ప్రదర్శిస్తోందన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ దానికి జూనియర్ భాగస్వామ్యంగా మారిందని అన్నారు. ఈ పరిస్థితులలో విప్లవో ద్యమాన్ని ముందుకు తీసుకు పోవడానికి శపథం పూనాలని, ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరు లను యాది చేసుకోవడం మన బాధ్యత అని నవంబర్ 1 నుంచి 9 వరకు అమరవీరుల వర్ధంతి సభలు జరపాలని కోరారు.

## ఏన్కూరులో పెయింటర్స్ యూనియన్ సమావేశం



ఏన్కూరు, నవంబర్ 01, (మనం న్యూస్): మండల పెయింటర్స్ మేస్త్రీలు, వర్కర్స్ ఐకమత్యంగా ఉంటూ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని పెయింటర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు బోడ రాజు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని కమ్మవారి కళ్యాణ మండపంలో యూనియన్ మండల అధ్యక్షుడు బోడ రాజు ఆధ్వర్యంలో మండల పెయింటర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెయింటర్స్ ఏకగ్రీవంగా పలు తీర్మానాలు చేశారు. ఏన్కూరు మండలంలో వేరే మండలాలకు చెందిన పెయింటర్స్ వచ్చి పని చేయకుండా చూడాలని, అలా పనిచేసిన యెడల యూనియన్‌కు ఫైన్ చెల్లించాలని తీర్మానించారు. ప్రతి నెల 1వ తారీకున పని ఆపాలని, దీనిని ఉల్లంగించిన వారికి రూ.2 వేల జరిమానా విధించడం జరుగు తుందని తీర్మానించారు. మండల పెయింటర్స్ మేస్త్రీలు, వర్కర్స్ ఐక మత్యంగా ఉంటూ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెయింటర్స్ కాంపెల్లి ప్రవీణ్, కిన్నెర నరసింహా రావు, కొరకొప్పుల శ్రీను, రవి, కిషోర్, భరత్, ఈశ్వర్, రాకేష్, నాగేశ్వరావు, అనిల్, చిన్ను, రమణ, బాలాజీ, నర్సింహారావు, మండలపె యింటర్స్ మేస్త్రీలు, వర్కర్స్ పాల్గొన్నారు.

## ఏన్కూరులో మదన్ లాల్ ప్రచారం

- 30 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరిక



ఏన్కూరు, నవంబర్ 01, (మనం న్యూస్): మండలంలో వైరా బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ విస్తృత ప్రచారం చేశారు. మండల పరిధిలోని రంగాపురం, నెమలిపురి మూలపోచారం, శ్రీరాంపురం, టిఎల్ పేట గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ పథకాలను ఓటర్లకు వివరించారు. శ్రీరాంపురం తండాలో కాంగ్రెస్ పార్టీ నుంచి 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా మదన్ లాల్ వారికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. కారు గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం అంబేద్కర్ నగర్ కాలనీలోని చర్చిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా దిశ కమిటీ సభ్యులు భాదావత్ బాలాజీ, మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, నా యకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



కూసుమంచి, నవంబర్ 01, (మనం న్యూస్): కూసుమంచి మండలంలోని అజ్మీర్ హీరా మాల్ తండా గ్రామపంచాయతీ పరిదిలోని బురేను గుట్ట తండా గ్రామ సర్పంచ్ మూడు కోటు తమ్ముడైన బోజు బుధవారం అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్ ఆత్మ కమిటీ చైర్మన్ రామా సహాయం బాలకృష్ణారెడ్డి, ఎస్ ఉపేందర్ రెడ్డి, మండల కార్యదర్శి ఆసిఫ్ పాషా, టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు చాట్ల పరుశు రామ్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ అలీ, భారీ మల్సూరు, జహంగీర్, వీరబాబు, జానయ్య పెరుగు సైదబాబు, తదితరులు వారి స్వగ్రా మానికి వెళ్లి అతని భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగాని వాళులర్పించారు, వారి కుటుంబాన్ని ఓదార్చారు.

## చంద్రబాబు విడుదల సందర్భంగా వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



ఎర్రుపాలెం, నవంబర్ 01, (మనం న్యూస్): చంద్రబాబు విడుదల సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో జమలాపురం వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డాక్టర్ రామనాథం ఆధ్వర్యంలోని తెలుగుదేశం బృందం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. తెలుగదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకి అన్ని విఘ్నాలు తొలిగిపోవాలని, ఏవిధమైన యిబ్బందులు, రాజకీయ ఒడిదుడుకులు లేకుండా ఆయనకు మనో నిబ్బరం, మానసిక ప్రశాంతత చేకూరాలని సంకల్పం చేస్తూ, చంద్రబాబుగోత్ర నామాలతో, జమలాపురం వెంకటేశ్వర స్వామి వారికి, లక్ష్మీ దేవి అమ్మ వార్లకు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలోమధిర, ఎర్రుపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు జమలాపురం వరకు పాదయాత్రగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చేకూరి శేఖర్ బాబు, మల్లాది హనుమంతరావు, వేమూరి సునీల్, దోమందుల సామేలు, చెరుకూరి కృష్ణారావు, చావా శివాజి, వాసిరెడ్డి నాగేశ్వరరావు, మేడా వెంకటేశ్వరరావు, దేవభక్తుని వెంకట్, గడ్డం రమేష్, యలమంచిలి శివ, సాయి, యర్రం వెంకటకృష్ణ, పావులారి వెంకట్, చేకూరి లీలా ప్రసాద్, నాగులంచ శ్రీనివాసరావు, గూడూరు వెంకటేశ్వరరెడ్డి, వేముల వెంకటేశ్వరరావు, గురజాల సత్యనారాయణ, శీలం నాగిరెడ్డి, చటారి ముసలి, సామినేని రామారావు, చాట్ల బాబూరావు, వల్లపురి వెంకటేశ్వరరావు, మేడేపల్లి రాణి, కోనేరు రాణి, మన్నేపల్లి రత్నకుమారి, మట్టూరి దర్గా శ్రీనివాసరావు, సామినేని శ్రీకాంత్, కర్నాటి శ్రీను, కర్నాటి వెంకటేశ్వరావు, కర్నాటి చిన శ్రీను, తదితరులు పాల్గొన్నారు. బాబు గారు బెయిల్ పై విడుదలయిన సందర్భంగా, సీనియర్ టిడిపి నాయకుడు మేడా వెంకటేశ్వరరావు స్వామి వారికి తలనీలాలు సమర్పించి బాబుగారి పట్ల తన అభిమానాన్ని చాటుకున్నారు. అంతకుముందు మధిర నుండి బయలుదేరిన తెలుగుదేశం బృందానికి, దెందుకూరు వద్ద, దెందుకూరు సొసైటీ ఛైర్మన్ కోట వెంకటకృష్ణ అల్పాహార ఏర్పాట్లు చేసారు. పూజా కార్యక్రమాలు పూర్తయ్యాక జమలాపురం కొండమీద టిడిపి బృందానికి ఇల్లందులపాడు మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకుడు చావా శివాజీ సౌజన్యంతో భోజన ఏర్పాట్లు చేసారు. పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేసిన టిడిపి కార్యకర్తలకు, అభిమానులకు, డా.రామనాథం ధన్యవాదాలు తెలిపారు.

## వేగంగా వస్తున్న మోటార్ సైకిల్‌ను ప్రచార రథం ఢీ

- సమన్వయ లోప వల్లనే ప్రమాదం: కాంగ్రెస్



మధిర, నవంబర్ 01, (మనం న్యూస్): మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో వేగంగా వస్తున్న మోటార్ సైకిల్ సమన్వయ లోపం వల్ల ప్రచార రథం ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మందలపు తిరుపతిరావు, బత్తుల వెంకటేశ్వరరావు లకు స్వల్ప గాయాలయ్యాయి. అక్కడే ఉన్నటువంటి స్థానిక కాంగ్రెస్ నాయకులు తుంపా వెంకటేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు, సంపసారు రామకృష్ణ వెంటనే అంబులెన్స్‌ను పిలిపించి ఖమ్మంలోని కిమ్స్ హాస్పిటల్‌కు తరలించి వైద్య సేవలను అందించారు. ఇది తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధారా బాలరాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, నిడమానూరి వంశీకృష్ణ, తేజావత్ బాలు నాయక్, సేవాదళ్ అధ్యక్షులు ఆదురి శ్రీనివాస్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వద్దండయ్య, శ్రీనివాస నాయుడు ఖమ్మం హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్కతో మాట్లాడి అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చినారు. అలాగే ఈ ప్రమాద సంఘటన గురించి బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నటువంటి దుష్ప్రచారం రాజకీయాలకు బ్రష్టు పట్టించే విధంగా ఉందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.

## ఠాగూర్ విద్యాసంస్థలో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు




వైరా, నవంబర్ 01, (మనం న్యూస్): స్థానిక ఠాగూర్ విద్యాసంస్థలెన డిగ్రీ కళాశాల, క్రాంతి జూనియర్ కళాశాలల్లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ అధ్యక్షతన బుధవారం సైబర్ క్రైమ్ సమాచార అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా క్రైమ్ డిపార్ట్మెంట్ ఏసీపి మాట్లాడుతూ నెట్ కనెక్షన్ ద్వారా మాత్రమే ఈ నేరాలకు పాల్పడడం జరుగుతుందని ఫేస్బుక్, వాట్సాప్, డెస్క్ టాప్, ఇంస్టాగ్రామ్, మెసెంజర్, స్నాప్ చాట్ మొదలైన విభాగాల నుండి విభిన్న పద్ధతుల ద్వారా నేరాలకు పాల్పడుతున్నారని వివరించారు. వీటి పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్రైమ్ డిపార్ట్మెంట్ సీఐ నరసింహారావు మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాలకు 1930 నెంబర్కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని అదేవిధంగా క్రైమ్ గౌట్. ఇన్ ద్వారా సమాచారం అందించవచ్చని తెలిపారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ మాట్లాడుతూ ముఖ్యంగా మొబైల్ ద్వారా వచ్చే కాల్స్ ద్వారా ఏటీఎం కార్డు నెంబర్ చెప్పడం ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని అనవసరమైన లింక్స్ ఓపెన్ చేయడం ద్వారా డబ్బులు పోగొట్టుకుంటున్నారని వీటి పట్ల మొబైల్ ఫోన్ వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ డిపార్ట్మెంట్ ఎస్సై రంజిత్, ఏఎస్ఐ వెంకటనారాయణ, బాల్య, సిహెచ్ కృష్ణారావు లింగారావు, కళాశాలల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి రైతులను ఆదుకోండి



బోనకల్, నవంబర్ 01, ( మనం న్యూస్): తెగులు దొప్ప లాంటి వైరస్ సోకి నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవాలని సిపిఐ బోనకల్ మండల సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మండల పరిధిలోని రాపల్లి గ్రామంలో తెగులు, దోప్ప వైరస్ సోకిన పంటపొలాలను సిపిఐ బోనకల్లు మండల బృందం పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి మిర్చి రైతులను వైరస్ ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. 2021, 22 సంవత్సరాల కాలంలో నల్ల నల్లి ఎర్రనల్లి మిర్చి రైతులను అప్పుల పాలు చేసిందన్నారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక వైరస్ మిర్చి రైతులను ఇబ్బందులు కురిచేస్తూ దిగుబడి తగ్గేలా చేస్తున్నా వ్యవసాయ అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటివరకు ఎర్ర నల్లి, నల్ల నల్లి ఎందుకు వస్తుందో తెలుసుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ సంవత్సరం తెగులు, దొప్పలతో మిర్చి పంట మొత్తం దెబ్బతింటుందన్నారు. గత సంవత్సరంలో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఏమాత్రం సహాయం చేయలేదన్నారు. ఈ సంవత్సరం మిర్చి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో మిర్చి రైతులకై పోరాటం చేస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకిన పవన్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఏనుగు రామకృష్ణ, మండల నాయకులు ఏనుగు రవి, రైతులు గంగదేవుల రామకృష్ణ, గంగదేవుల నాగయ్య, చంపసాల వెంకటకృష్ణ, గంగ దేవల నరసింహ, కొండపనేని రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వచ్చిన వెంటనే ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ

- మల్లు నందిని విక్రమార్క



మధిర, నవంబర్ 01, (మనం న్యూస్): కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని చేస్తామని సిఎల్పి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క పేర్కొన్నారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లందులపాడు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ మల్లు భట్టి విక్రమార్కని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, కాంగ్రెస్ పార్టీ హయాంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ, పింఛన్లు, ఉద్యోగ అవకాశాలు తదితర సంక్షేమాలు పథకాలు అన్ని ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలుసు రైతన్నలు పడే కష్టాలు అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులకు రైతు భరోసా పథకం కింద ఎకరానికి 15,000రూపాయలు అందిస్తాం.ఇది కేవలం రైతులకే కాదు కౌలు చేసుకునే రైతులకు కూడా ఇస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఒకేసారి 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తాం. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎవరు అధైర్య పడవద్దని మల్లు నందిని అన్నారు.

# శతకొట్టిన డికాక్, డస్సెన్..

వన్డే ప్రపంచకప్ 2023లో భాగంగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న మ్యాచ్లో సౌతాఫ్రికా బ్యాటర్లు దుమ్మురేపారు. క్వింటన్ డికాక్ (116 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్సులతో 114), రాసీ వాన్ డెర్ డస్సెన్(118 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్సులతో 133) సెంచరీలతో సత్తా చాటడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లకు 357 పరుగులు చేసింది. డేవిడ్ మిల్లర్(30 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సులతో 53) హాఫ్ సెంచరీతో రాణించాడు. న్యూజిలాండ్ బౌలర్లలో టీమ్ సౌథీ(2/77) రెండు వికెట్లు తీయగా.. ట్రెంట్ బౌల్ట్, జేమ్స్ నీషమ్ తలో వికెట్ పడగొట్టారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. కెప్టెన్ టెంబా బవుమా(24) మరోసారి నిరాశపరిచాడు. బౌల్ట్ బౌలింగ్లో క్యాచ్ ఔట్గా వెనుదిరిగాడు. దాంతో పవర్ ప్లేలో సౌతాఫ్రికా వికెట్ నష్టానికి 43 పరుగులే చేసింది. క్రీజులోకి వచ్చిన రాసీ వాన్ డెర్ డస్సెన్‌తో కలిసి క్వింటన్ డికాక్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఆచితూచి ఆడిన ఈ జోడీ క్రీజులో సెట్ అయ్యేందుకు టైమ్ తీసుకుంది. వీలు చిక్కిన బంతిని బౌండరీలకు తరలించింది. ఈ క్రమంలోనే డికాక్ 62 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నా.. డస్సెన్ 61 బంతుల్లో అర్ధశతకాన్ని నమోదు చేశాడు. హాఫ్ సెంచరీల అనంతరం ఈ జోడీ మరింత సాధికారికంగా బ్యాటింగ్ చేసింది. డికాక్ కాస్త జోరు పెంచి కివీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. ఈ క్రమంలో అతను 103 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ టోర్నీలో అతనికిది నాలుగో సెంచరీ కావడం విశేషం. సెంచరీ అనంతరం ధాటిగా ఆడే ప్రయత్నం చేసిన డికాక్ను సౌథీ పెవిలియన్ చేర్చాడు. దాంతో రెండో వికెట్కు నమోదైన 200 పరుగుల భాగస్వామ్యానికి తెర పడింది. క్రీజులోకి వచ్చిన డేవిడ్ మిల్లర్ సాయంతో వాన్ డెర్ డస్సెన్ 101 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాటిగా ఆడిన ఈ ఇద్దరూ జట్టు స్కోర్ను 45.3 ఓవర్లలోనే 300 ధాటించారు. డస్సెన్ను సౌథీ బౌల్ చేయడంతో మూడో వికెట్కు నమోదైన 78 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన హెన్రీచ్ క్లాసెన్(15 నాటౌట్) ధాటిగా ఆడిన మిల్లర్ 29 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. చివరి ఓవర్లో నీషమ్ బౌలింగ్లో క్యాచ్ ఔట్గా వెనుదిరిగాడు. ఆఖరి బంతి ఆడిన కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్ సిక్సర్ బాది ఇన్నింగ్స్ను ఘనంగా ముగించాడు.



## డేవిడ్ మిల్లర్ మెరుపు హాఫ్ సెంచరీ



పుణె: సౌతాఫ్రికా బ్యాట్స్‌మెన్.. డేవిడ్ మిల్లర్ హాఫ్ సెంచరీ కొట్టాడు. కివీస్తో జరుగుతున్న మ్యాచ్లో అతను 29 బంతుల్లో 53 అర్ధశతకం బాది నీషమ్ బౌలింగ్లో ఔటయ్యాడు. దాంట్లో రెండు ఫోర్లు, నాలుగు సిక్సులు ఉన్నాయి. తొలుత టాస్ గెలిచిన కివీస్ ముందుగా ఫీల్డింగ్ ఎంచుకున్నది. మరో బ్యాట్స్‌మెన్ వాన్ డస్సెన్ 133 పరుగులు చేసి ఔటయ్యాడు.

# ఆస్ట్రేలియాకు బిగ్ షాక్.. స్టార్ ప్లేయర్ దూరం!



2023లో వరుస విజయాలతో జోరు మీదున్న ఆస్ట్రేలియా క్రికెట్ టీమ్కు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఆల్‌రౌండర్ గ్లేన్ మ్యాక్స్వెల్ అనూహ్యంగా జట్టుకు దూరమయ్యాడు. సరాదాగా గోల్ఫ్ ఆడేందుకు వెళ్లిన మ్యాక్స్వెల్ గాయపడ్డాడు. గోల్ఫ్ కార్ట్పైనుంచి అతను జారి పడినట్లు తెలుస్తోంది. సోమవారం జరిగిన ఈ ఘటనలో మ్యాక్స్వెల్ తలకు గాయమైనట్లు సమాచారం. క్లబ్ హౌస్ నుంచి టీమ్ హోటల్కు వచ్చే క్రమంలో మ్యాక్స్వెల్ గోల్ఫ్ కార్ట్పైనుంచి పడినట్లు తెలుస్తోంది. తలకు గాయమైన నేపథ్యంలో క్రికెట్ ఆస్ట్రేలియా రూల్స్ ప్రకారం మ్యాక్స్వెల్ను 6 నుంచి 8 రోజుల పాటు మెడికల్ పర్యవేక్షణలో ఉంచనున్నారు. ఈ క్రమంలోనే అతను ఇంగ్లండ్‌తో శనివారం జరిగే మ్యాచ్కు దూరం కానున్నాడు. నంబర్ 7న అఫ్గానిస్థాన్ జరిగే మ్యాచ్కు కూడా అందుబాటులోకి వచ్చే అవకాశం లేదు. అయితే మంచి విషయం ఏంటంటే మ్యాక్స్వెల్ గాయం మరీ పెద్దది కాకపోవడం. ఈ రెండు మ్యాచ్ల అనంతరం అతను జట్టులోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు. మ్యాక్స్వెల్ గైర్హాజరీతో ఆస్ట్రేలియా మార్కస్ స్టోయినీస్ లేదా కామెరూన్ గ్రీన్ను తుది జట్టులోకి తీసుకురానుంది. నెదర్లాండ్స్తో జరిగిన మ్యాచ్లో మ్యాక్స్వెల్ రికార్డు శతకాన్ని నమోదు చేశాడు. వరల్ కప్ చరిత్రలోనే అత్యంత వేగంగా సెంచరీ నమోదు చేసిన ఆటగాడిగా నిలిచాడు. మ్యాక్స్వెల్ గైర్హాజరీ ఆస్ట్రేలియాకు నష్టం చేయనుంది. మ్యాక్సీ బ్యాటింగ్ కంటే అతని ఆఫ్ స్పిన్ ఆ జట్టుకు కీలకం. ఆడమ్ జంపా ఒక్కడే జట్టులో స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా ఉన్నాడు. మ్యాక్స్వెల్ గైర్హాజరీలో ట్రావిస్ హెడ్ స్పిన్ బాధ్యతలు పంచుకోవాల్సి ఉంటుంది. న్యూజిలాండ్తో జరిగిన గత మ్యాచ్‌తోనే జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన ట్రావిస్ హెడ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. వరుసగా రెండు పరాజయాలతో టోర్నీని ప్రారంభించిన ఆసీస్.. ఆ తర్వాత అద్భుత ప్రదర్శనతో నాలుగు మ్యాచ్లు గెలిచి సెమీస్ రేసులో నిలిచింది. సెమీస్ బెర్త్ ఖాయం కావాలంటే ఆ జట్టు చివరి మూడు మ్యాచ్లో కనీసం రెండు మ్యాచ్లు గెలవాల్సి ఉంటుంది. ఇంగ్లండ్‌తో పాటు అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్ జట్లతో ఆసీస్ తలపడాల్సి ఉంది.

## రోహిత్ శర్మను ఊరిస్తున్న జి'గేల్' రికార్డ్!

2023లో టీమిండియా కెప్టెన్, డాషింగ్ ఓపెనర్ రోహిత్ శర్మ దుమ్ము రేపుతున్నాడు. ప్రతీ మ్యాచ్లోనూ విధ్వంసకర బ్యాటింగ్‌తో టీమిండియాకు అదిరిపోయే ఆరంభాన్ని అందిస్తున్నాడు. ఆరు ఇన్నింగ్స్లో 66.63 సగటుతో 398 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీతో పాటు రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. విధ్వంసకర బ్యాటింగ్తో పరుగుల మోత మోగిస్తున్న రోహిత్ శర్మ.. అరుదైన రికార్డులను కూడా తన పేరిట లిఖించుకుంటు న్నాడు. ఇప్పటికే ఈ ఏడాది 50 సిక్సర్ల ఫీట్ సాధించిన రోహిత్ శర్మ.. అంతర్జాతీయ క్రికెట్లో అత్యధిక సిక్సులు బాదిన ఆటగాడిగానూ చరిత్రకెక్కాడు. ఈ క్రమంలో వెస్టిండీస్ దిగ్గజం, యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ రికార్డును బద్దలుకొట్టాడు. క్రిస్ గేల్ 483 మ్యాచ్లో 553 సిక్సులు బాదగా.. రోహిత్ 453 మ్యాచ్లోనే 556 సిక్సులతో ఈ ఫీట్ సాధించాడు. ఇక క్రిస్ గేల్కు సంబంధించిన మరో సిక్సర్ల రికార్డుపై రోహిత్ శర్మ కన్నేసాడు. వన్డే వరల్ కప్ ఎడిషన్లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా నిలిచేందుకు రోహిత్ 7 సిక్సర్ల దూరంలో నిలిచాడు. శ్రీలంకతో గురువారం జరిగే మ్యాచ్లో రోహిత్ శర్మ ఈ ఫీట్ సాధిస్తాడని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. తాజా ప్రపంచకప్లో రోహిత్ శర్మ ఇప్పటికే 20 సిక్సులు బాదాడు. శ్రీలంకతో మ్యాచ్లో రోహిత్ భారీ ఇన్నింగ్స్ ఆడి 7 సిక్సర్లు కొడితే ఓ ప్రపంచకప్ ఎడిషన్లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా రోహిత్ శర్మ చరిత్రకెక్కుతాడు. ఈ క్రమంలో యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ రికార్డును అధిగమిస్తాడు. ఈ జాబితాలో గేల్ టాప్లో ఉన్నాడు. 2015 ప్రపంచకప్లో అతను 26 సిక్సులు బాదాడు.

## వరల్డ్ కప్ మధ్యలోనే ఇంగ్లాండ్ స్టార్ ప్లేయర్ రిటైర్‌మెంట్



ఐసీసీ వరల్ కప్ 2023లో ఏ మాత్రం అంచనాలను అందు కోలేక పోతున్న జట్లు ఏవైనా ఉన్నాయంటే అవి- ఇంగ్లాండ్, పాకిస్తాన్లే. నాసిరకం ఆటతీరును ప్రదర్శిస్తోన్నాయా రెండు జట్లూ. అభిమానులను తీవ్రంగా నిరాశ పరుస్తోన్నాయి. ఈ రెండూ గతంలో వరల్ కప్ ఛాంపియన్గా నిలిచినవే. ఇంగ్లాండ్ తన స్థాయి తగ్గట్లుగా ఆడట్లేదు. 2019లో ఛాంపియన్గా నిలిచిన ఆ జట్టు ఇప్పుడు సెమీ ఫైనల్స్కు కూడా చేరుకోలేని దుస్థితిని ఎదుర్కొంటోంది. గ్రూప్ దశలోనే ఇంటి దారి పట్టడం దాదాపుగా ఖాయం చేసుకుంది. వరుస ఓటములు ఆ జట్టును వెంటాడుతున్నాయి. కొమ్ములు తిరిగిన ప్లేయర్లు ఉన్నప్పటికీ.. ఒడ్డున పడట్లేదు. బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా విఫలమౌతోన్నారు. ఫీల్డింగ్లోనూ చెప్పుకోదగ్గ మెరుపులేవీ కనిపించట్లేదు. ఇక ముందు కూడా పుంజుకుంటుందనేది అనుమానమే. ఈ పరిస్థితుల్లో ఈ నెల 4వ తేదీన తన తదుపరి మ్యాచ్ ఆడబోతోంది ఇంగ్లాండ్. ఆస్ట్రేలియాను ఢీ కొట్టబోతంది. అహ్మదాబాద్లోని నరేంద్ర మోదీ స్టేడియం దీనికి వేదిక. నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న ఇంగ్లాండ్ జట్టుకు షాక్ ఇచ్చాడు స్టార్ ఫాస్ట్ బౌలర్ డేవిడ్ విల్లే. వరల్ కప్ కొనసాగుతుండగానే తన రిటైర్మెంట్ను ప్రకటించాడు. అంతర్జాతీయ క్రికెట్కు గుడ్ బై చెప్పా డు. ఈ వరల్ కప్లో ఇంగ్లాండ్ ఆడబోయే చిట్టచివరి మ్యాచ్.. తనకు కూడా ఆఖరు అవుతుందని వెల్లడించాడు. డేవిడ్ విల్లే వయస్సు 33 సంవత్సరాలే. అయినప్పటికీ- అతను ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణం లేకపోలేదు. ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డ్ అతని కాంట్రాక్ట్ను పునరుద్ధరించలేదు. ఇలాంటి రోజు ఒకటి వస్తుందని అనుకోలేదని, ఇంకా క్రికెట్ ఆడే సామర్థ్యం తనకు ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. అన్ని కోణాల్లో ఆలోచించిన తరువాతే రిటైర్మెంట్ నిర్ణయం తీసుకున్నానని, వరల్ కప్లో తాను ఆడబోయేదే చివరి మ్యాచ్ అవుతుందని డేవిడ్ విల్లే వ్యాఖ్యానించాడు. జాతీయ జట్టు తరఫున ఆడినందుకు గర్వపడుతున్నానని, ఇక తన భార్యబిడ్డలు, తల్లిదండ్రుల కోసం సమయాన్ని కేటాయిస్తానని పేర్కొన్నాడు. ఇప్పటివరకు 70 వన్డే ఇంటర్నేషనల్స్ ఆడిన విల్లే 94 వికెట్లు పడగొట్టాడు. 43 టీ20 ఇంటర్నేషనల్స్‌లో 51 వికెట్లు తీసుకున్నాడు. ఐపీఎల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిథ్యాన్ని వహిస్తోన్నాడు. ఇప్పటివరకు 11 మ్యాచ్లల్లో ఆరు వికెట్లు కూల్చాడు. 2/16 అతని బెస్ట్ బౌలింగ్.

# నయనతార 'అన్నపూరణి' విడుదల తేదీ ఫిక్స్




బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ నటించిన తాజా చిత్రం 'జవాన్'. ఈ సినిమాతోనే నేషనల్ వైడ్ బ్లాక్ బస్టర్ని అందుకుంది తమిళ లేడి సూపర్ స్టార్ నయనతార. అయితే ఈ సినిమా ఇచ్చిన జోష్‌తో తాజాగా మరో సినిమా అనౌన్స్ చేసింది. నీలేష్ కృష్ణ అనే కొత్త దర్శకుడితో నయనతార చేస్తున్న కొత్త చిత్రం 'అన్నపూరణి'. నయన్ కెరీర్లో 75వ సినిమాగా వస్తున్న ఈ చిత్రాన్ని ఎస్.ఆర్. రవీంద్రన్ సమర్పణలో, నాస్ స్టూడియోస్ -ట్రైడెంట్ ఆర్ట్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుడగా.. ఇటీవలే విడుదల చేసిన ఈ సినిమా గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలా ఉంటే.. ఈ మూవీ నుంచి మేకర్స్ సాలిడ్ అప్డేట్ ఇచ్చారు. ఈ సినిమాకు సంబంధించి చిత్రబందం విడుదల తేదీ ప్రకటించింది. ఈ సినిమాను డిసెంబర్ 01న విడుదల చేయనున్నట్లు తెలిపింది. దీనితో పాటు సినిమా నుంచి కొత్త పోస్టర్ను వదిలింది. ఈ పోస్టర్లో డైనింగ్ టేబ్పు నాన్ వెజ్ ఫుడ్ ఉండగా.. దాని ముందు నయన్ నిలుచుని ఉంది. రీసెంట్‌గా విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ చూస్తే.. సంప్రదాయ బ్రాహ్మణ అమ్మాయిగా నయనతార ఇందులో కనిపిస్తుంది. ఫ్యామిలీ అంతా పూజా కార్యక్రమాలతో నిమగ్నమై ఉంటే.. నయన్ చదువుకుంటున్నట్లు బిల్డప్ ఇస్తూ.. చికెన్ కాబాబ్లను తినాలని ఆశగా చూస్తున్నట్లు ఉంది. ఇక మూవీలో జై, సత్యరాజ్, అచ్యుత్ కుమార్, కెఎస్ రవి కుమార్, సురేష్ చక్రవర్తి సహా పలువురు నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సత్యన్ సూర్యన్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నారు.

# 'ఈగల్' విషయంలో డౌట్ వొద్దు..

## మాస్ మహారాజా ఫ్యాన్స్ ఫుల్ ఖుషి.!




ఈ సంక్రాంతికి బాక్సాఫీసు వద్ద గట్టి పోటీ వుండబోతుంది. మహేష్ బాబు గుంటూరు కారం, వెంకటేష్ సైంధవ్, రవితేజ ఈగల్, విజయ్ దేవరకొండ 'ఫ్యామిలీ స్టార్', నాగార్జున 'నా సామిరంగ' తో పాటు పాటు ప్రశాంత్ వర్మ డైరెక్ట్ చేస్తున్న క్రేజీ మూవీ హనుమాన్ .. ఇప్పటివరకూ సంక్రాంతి బెర్త్‌ని ఖరారు చేసుకున్నాయి. అయితే ఇందులో రవితేజ ఈగల్ చిత్రం సంక్రాంతి బరిలో దిగడం లేదని ప్రచారం జరుగుతుంది. జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రావడం లేదని, ఈ సినిమా షూటింగ్ ఇంకా చాలా వుందని, సంక్రాంతికి అందుకోలేకపోచ్చని కథనాలు వినిపించాయి. అయితే ఈ ప్రచారంపై ఈగల్ టీం క్లారిటీ ఇచ్చింది. అవన్నీ రూమర్స్. ముందుగా అనుకున్న తేదీకే సినిమా విడుదలవుతుంది. ఇందులో ఎలాంటి మార్పు లేదు అని టీం స్పష్టం చేసింది. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, కావ్యా థాపర్ హీరోయిన్స్. ఈ చిత్రాన్ని టి.జి.విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.

# 'తంగం'గా జాన్వీకపూర్..



టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ హీరోగా.. కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'దేవర'. ఈ చిత్రంతో శ్రీదేవి గారాలపట్టి జాన్వీకపూర్ తెలుగు పరిశ్రమకు పరిచయం అవుతుంది. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తొలిభాగం 2024 ఏప్రిల్ 5న విడుదల కానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి తారక్ లుక్‌తో పాటు, సైఫ్ అలీఖాన్, జాన్వీకపూర్ లుక్‌లను రిలీజ్ చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. 'దేవర' నుంచి జాన్వీ కపూర్ కొత్త లుక్ విడుదల చేశారు. ఇక ఈ సినిమాలో జాన్వీ తంగం అనే పాత్రలో కనిపిస్తుందని చిత్ర యూనిట్ ప్రకటించింది. లంగా ఓణీతో పక్కా పల్లెటూరి అమ్మాయిగా కనిపిస్తున్న జాన్వీ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ప్రస్తుతం గోవాలో కొన్ని హై ఓల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేస్తున్నారు. ఇందులోని యాక్షన్ సన్నివేశాల కోసం హాలీవుడ్ కొరియోగ్రాఫర్స్ పని చేస్తున్నారు. గోవాలో షూట్ పూర్తి కాగానే మూవీ యూనిట్ గోకర్ణ షిఫ్ట్ కానుంది. అక్కడ భారీ సెట్ వేసి కొన్ని సన్నివేశాలు తీయనున్నారు. ఇక చిత్రబృందం ఇప్పటి వరకు విడుదల చేసిన పోస్టర్లతో 'దేవర' పై అంచనాలు నెలకొన్నాయి.

మనం సినిమా
manamcinema

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Nava Telangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godhavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar. 505001, Telangana. Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2017/73893. E-mail Id: editor@manamnews.com.